


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 1 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 299 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్.. సుప్రీం కీలక వ్యాఖ్యలు



# దమ్ముంటే అసెంబ్లీకి రా..

### లెక్కలు తేల్చుకుందాం
### మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
### సోషల్ మీడియాలో రాఖీ సావంత్‌కూ లైక్‌లొస్తాయ్
### కేసీఆర్‌కు ప్రజలతో బంధాలు తెగాయని వ్యాఖ్య




**రంగారెడ్డి, జనవరి 31 (అక్షరం న్యూస్)**

తాను కొడితే మామూలుగా ఉండదన్న మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా బదులిచ్చారు. 'బలంగా కొట్టడమేమోగానీ.. కట్టె లేకుండా నిలబడు చూద్దాం' అంటూ ఎద్దేవా చేశారు. ఫామ్‌హౌసలో ఉండి మాట్లాడటం కాదని, దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, ఎవరేంటో లెక్కలు తేల్చుకుందామని సవాల్ విసిరారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150వ వార్షికోత్సవ వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తొలుత విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పగిస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులు పందికొక్కుల్లా దోచుకుతిన్నారని, పదేళ్లలో రూ. 7 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. "అన్ని వర్గాలకు పంగనామాలు పెట్టిన చరిత్ర చంద్రశేఖర్‌రావుది. జహంగీర్ పీర్ దర్గాకు రూ.100 కోట్లు ఇస్తానని, రాజన్న సిరిసిల్ల ఆలయానికి రూ.100 కోట్లు ఇస్తానని మోసం చేశాడు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుతోపాటు ఇతర ప్రాజెక్టులు పూర్తిచేస్తామని మాట ఇచ్చి ఎండబెట్టి దుర్మార్గుడు. ఏడాది కూడా కాకముందే ఆయన కోసం ప్రజలు ఏడుస్తున్నారట! నీకోసం ఎవరూ బాధపడడం లేదు. నువ్వు బలంగా కొట్టడమేమోగానీ.. కట్టె లేకుండా నిలబడు చూద్దాం. 14 నెలలు ఫామ్‌హౌసలో ఉంటూ గంభీరంగా చూస్తున్నానంటున్నావ్. ఏం చూస్తున్నావ్? అచ్చోసిన ఆంబోతుల్లా కొడుకును, అల్లుడిని ప్రజల మీదకు వదిలావ్.

### భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా

# నిలుపుతాం

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యమని అన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్‌కు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. జనవరి 31న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఉభయసభలను ఉద్దేశిస్తూ పార్లమెంట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్లమెంట్ ఉభయ సభలు నివాళులు అర్పించాయి. ప్రధానిగా ఆయన చేసిన సేవలను పార్లమెంట్ సాక్షిగా కొనియాడారు. మరోవైపు మహా కుంభమేళా తొక్కిసలాట ఘటనలో మృతులకు సైతం ఉభయ సభల సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ.. "బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. మా ప్రభుత్వం మూడో టెర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి దూసుకెళ్తోంది. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. పేద, మధ్యతరగతి

### వికసిత్ భారత్‌కు

# ఊతమిచ్చేలా బడ్జెట్

న్యూఢిల్లీ, జనవరి 31: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నారు. అనంతరం లోక్‌సభలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. కాగా.. పార్లమెంటు సమావేశాలు ప్రారంభానికి ముందు పార్లమెంటు ఆవరణలో ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలపై లక్ష్మీదేవి కరుణ చూపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చ జరగాలన్నారు. బడ్జెట్ సమావేశాల్లో అర్ధవంతమైన చర్చకు



### గులాబీ దళమంతా సిద్ధం..

# తప్పదిక యుద్ధం

**ఈ నెలాఖరులో బీఆర్ఎస్ భారీ సభ**
**తెలంగాణ రక్షకులుగా ప్రాణాలకు తెగించి పోరాడాలె**
**కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలె**
**'సంగమేశ్వర-బసవేశ్వర'కు హరీశ్ దండయాత్ర చేయాలి**
**ఏదో చేస్తరని ఆశపడ్డరు.. ఇప్పుడు గోసపడుతున్నరు**
**కాంగ్రెసోళ్లు దొరికితే ప్రజలు ఉరికించి కొడుతరు**
**కరెంట్ కథ మళ్లీ మొదటికి..మార్చి, ఏప్రిల్లో ఎట్లుంటదో!**
**కాంగ్రెస్ తెలివితక్కువతనానికి కాగ్ నివేదికే నిదర్శనం**
**ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని క్షమించం**
**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. కాంగ్రెస్ సర్వేనే సాక్ష్యం**
**బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**



**గజ్వేల్, జనవరి 31(అక్షరం న్యూస్)**

'ఈ రోజు నేను గంభీరంగా ఉన్నా. మౌనంగా చూస్తున్నా..త్వరలోనే వస్తా' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యక్ష పోరాటాలను లేవదీయాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒకరికీ మేలు జరిగే దాకా బీఆర్ఎస్ పార్టీ రక్షణ కవచంలా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. 'ఫిబ్రవరి నెలాఖరులో ఒక బహిరంగ సభ పెట్టుకుందాం. తెలంగాణ శక్తి ఏందో మళ్లోసారి చూపి వీళ్ల మెడలు వంచి భవిష్యత్తు కోసం రాజీలేని పోరాటం చేస్తాం' అని చెప్పారు. శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేదపల్లి

# మార్చిలో స్థానిక సంస్థల ఎన్నికలు ?

**హైదరాబాద్, జనవరి 31(అక్షరం న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. బహుశ మార్చి లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ మేరకు ఫిబ్రవరి రెండో వారంలో నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది. ఇందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే ఉద్యోగులు, అధికారులతో వరస భేటీలతో ముఖ్యమంత్రి, మంత్రులు బిజీబిజీగా ఉన్నారు. మరో మూడు రోజుల్లో ఎన్నికలకు క్యాడర్‌ను కూడా సిద్ధం చేయనున్నారు.
రేపు కులగణన ముసాయిదా నివేదికతెలంగాణలో నిర్వహించిన బీసీ కులగణన ముసాయిదా నివేదికను అధికారులు సిద్ధం చేసి శనివారం సబ్‌కమిటీకి ఇవ్వనున్నట్లు తెలిసింది. ఫిబ్రవరి మూడో తేదీన సబ్‌కమిటీ సమావేశం నిర్వహించి ప్రభుత్వానికి సమర్పించనుంది. అలాగే 5న కేబినెట్‌లో ముసాయిదాకు ఆమోదించి, ఏడో తేదీన ఏర్పాటు చేయనున్న అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెడతారని తెలుస్తోంది.
ఫిబ్రవరి రెండో వారం తర్వాత ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానుంది. తొలుత 10 లేదా 12వ తేదీన రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ ప్రకటన విడుదల అవుతుందని తెలుస్తోంది. ఫిబ్రవరి 15న షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. మార్చి లో పోలింగ్ పూర్తి



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి..

### ప్రకటించిన ఏఐసీసీ

కరీంనగర్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి ఖరారు చేస్తూ ఏఐసిసి శుక్రవారం రాత్రి ప్రకటన విడుదల చేసింది. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ అదిలాబాద్, మెదక్, నిజాంబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ గా నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తున్నట్లు ప్రకటించారు. నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కావడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీజేపీ తమ అభ్యర్థిగా అంజిరెడ్డిని ప్రకటించిన విషయం విదితమే. బిఆర్ఎస్ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది.



# దమ్ముంటే అసెంబ్లీకి రా..

వారు ఊరిమీద పడి మేస్తున్నరు. వారిని అదుపులో పెట్టుకో. నేను మీలా మాట ఇచ్చి మడమ తిప్పను. హామీలు ఇచ్చి ఎగ్గొట్టను. అబద్ధాలు చెప్పడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు గుండు సున్నా. అయినా మీలో మార్పురాలేదు” అని రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.

%ూదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి

ప్రజలకు పంగనామాలు పెట్టారు..

దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లతోపాటు అనేక హామీలు ఇచ్చి ప్రజలకు పంగనామాలు పెట్టిన చరిత్ర కేసీఆర్‌ది అని సీఎం రేవంత్ ఆరోపించారు. అందుకే ప్రజలు ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు. “నువ్వు అసెంబ్లీకి వస్తే అన్నీ మాట్లాడకుందాం. అడిగిన లెక్కలన్నీ చెబుతా. మేము మాట తప్పం.. మడమ తిప్పం. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు, కూలీలకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సహాయం వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాం. నిరుద్యోగ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆరు నెలల్లోనే 55,143 ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. పదేళ్లలో బీఆర్ఎస్ ఇవ్వలేనన్ని ఉద్యోగాలు ఏడాదిలోనే ఇచ్చాం” అని సీఎం అన్నారు. వీటన్నింటిపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని చెప్పారు. తమ నేత రాహుల్‌గాంధీ ‘భారత్ జోడో’ యాత్రలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కులగణన చేపట్టి తొలిసారి బీసీల లెక్కలు తేల్చామన్నారు. కులగణన నివేదిక శనివారం రానుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన నివేదికతో పాటు కులగణన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు.

రాఖీ సావంత్‌కూ లైక్‌లు వస్తాయి..

కేసీఆర్ రద్దయిన వెయ్యి రూపాయల నోటు లాంటివారని, కాలం చెల్లిన నోట్లను జేబులో పెట్టుకుని తిరుగుతామా? అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌ను తెలంగాణ సమాజంలో అడిగేటోళ్లే లేరని, ఫామ్‌హౌసలో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు. ప్రజలు తిరస్కరించినా బీఆర్ఎస్ మారలేదని విమర్శించారు. “సోషల్ మీడియాలో కేసీఆర్‌కు, నాకు పోటీ పెడితే.. నాకంటే కేసీఆర్‌కు ఎక్కువ లైక్‌లు వచ్చాయంటున్నారు. కేంద్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్.. సోషల్ మీడియా, టిక్‌టాక్‌లో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. దీనినిబట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో సల్మాన్‌ఖాన్‌కు, రాఖీ సావంత్‌కు సోషల్ మీడియాలో పోటీ పెడితే.. రాఖీ సావంత్‌కే ఎక్కువ లైక్‌లు వచ్చాయి. అంతమాత్రాన సల్మాన్‌ఖాన్ గొప్పనటుడు కాకుండా పోతారా? ఆయన (కేసీఆర్) పెద్దమనిషి. ఆయన్ను నేను ఏమీ అనడం లేదు. ఊరిమీద పడి అరుస్తున్న తన అల్లుడిని, కొడుకును కంట్రోల్‌లో పెట్టుకోవాలి” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

విద్యారంగానికి అధిక ప్రాధాన్యం..

విద్యారంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందుకే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఈ పాఠశాల 150 ఏళ్ల వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం తన భాగ్యమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావుతోపాటు రాజకీయ ఉద్దండులు మర్రి చెన్నారెడ్డి, యూపీ మాజీ గవర్నర్ సత్యనారాయణరెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాసరావు, పౌరహక్కుల సంఘం నేత హరగోపాల్ వంటి ప్రముఖులు చదువుకున్న పాఠశాల చరిత్ర ఎంతో ఘనమైనదని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందనే విషయాన్ని తాను బలంగా నమ్ముతానని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే ఈ రంగానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ బడ్జెట్ రూ.21 వేల కోట్లకు పెంచామని, గతంలో ఏడు శాతం ఉండగా 11 శాతానికి తీసుకువచ్చామని తెలిపారు. రాబోయే రోజుల్లో 15 శాతం కేటాయిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించే విషయంపై ఉపాధ్యాయులు కొంత ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎవరిపైనా ఆరోపణలు చేయడం లేదంటూనే.. లోపాలను సవరించుకుందామన్నారు. “విద్యారంగంలో గణాంకాలు చూసినపుడు చిన్న చిన్న అంశాలు ఆశ్చర్యం, బాధ కలిగిస్తున్నాయి. రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది పిల్లలు చదువుతుండగా, 12,500 ప్రైవేటు స్కూళ్లలో 30 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రైవేటు స్కూళ్లలో చదువు చెప్పే టీచర్లు మీ కంటే గొప్పగా చదువుకున్నవారు కాదు. కానీ, ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల ఫలితాలు చూసినపుడు బాధ వేస్తుంది. ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు ఈ విషయంలో ఆలోచించాలి. పాఠశాలలు అయిపోయిన తరువాత విద్యార్థుల టాలెంట్ వెలికితీసి.. మేలి రత్నాలను తయారు చేయాలి.” అని సీఎం అన్నారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీని ఆదర్శవంతంగా తీర్దిదిద్దుదామన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పాఠశాల గొప్పదనాన్ని తన దృష్టికి తీసుకురావడంతో అభివృద్ధి కోసం రూ.16 కోట్లను మంజూరు చేశానని తెలిపారు.

క్రీడాభివృద్ధికి ప్రత్యేక చర్యలు..

జాతీయోద్యమ సమయంలో యువత కోసం మహాత్మాగాంధీ 1921-31 వరకు యంగ్ ఇండియా పత్రిక నిర్వహించారని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రారంభించామని సీఎం రేవంత్ తెలిపారు. క్రీడల్లో కూడా రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్నామని చెప్పారు. ఇక వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని సీఎం పిలుపునిచ్చారు.

తెలంగాణ విద్యా చరిత్రలో మొగిలిగిద్ద పాఠశాల ఓ జ్ఞాపకం: సీఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణ విద్యా చరిత్రలో మొగిలిగిద్ద పాఠశాల చెక్కుచెదరని జ్ఞాపకమని సీఎం రేవంత్‌పేర్కొన్నారు. ఆ పాఠశాలను సందర్శించినప్పుడు రాష్ట్రంలోని తండాలు, గూడేలు, మారుమూల పల్లెల నుంచి విద్యావ్యవస్థను పునరుద్ధరించుకోవాలన్న తన సంకల్పానికి ఒక స్ఫూర్తిగా అనిపించిందంటూ ‘ఎక్స్’లో ట్వీట్ చేశారు. 150 ఏళ్లగా విద్యా చైతన్యాన్ని వెదజల్లుతున్న మొగిలిగిద్ద పాఠశాలకు, దశాబ్దాలుగా అందుకు సహకరిస్తూ వస్తున్న ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు చెప్పారు.

## గులాబీ దళమంతా సిద్ధం..

# తప్పదిక యుద్ధం

మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పటేల్ ఆధ్వర్యంలో పాదయాత్రగా వచ్చిన కార్యకర్తలను కలిసిన సందర్భంగా కేసీఆర్ మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 14 నెలలు ఓపిక పట్టామని, వాళ్లు చేస్తున్న దుర్మార్గపు పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ తెలిపారు. ఎంతో కష్టపడి ఎన్నో ఏండ్లపాటు ఉద్యమాలు చేసి పోరాడితే తెలంగాణ వచ్చిందని, వచ్చిన తెలంగాణను పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి గాడిలో పెట్టిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో దేశంలోనే అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపితే కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలల్లోనే తెలంగాణను నాశనం చేసి ప్రజలను అరిగోస పెడుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ వచ్చిన ఆరేడు నెలల్లోనే బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు 24 గంటల కరెంటు సరఫరా చేసిందని, పెద్దపెద్ద సిపాయిల్లాగా భావించే కాంగ్రెస్ వాళ్లు గతంలో ఆ పని ఎందుకు చేయలేకపోయారని నిలదీశారు.

ఏదో చేస్తరనుకొని గోసపడుతున్నరు

‘కాంగ్రెసోళ్లు ఏదో చేస్తరని ప్రజలు ఆశపడ్డరు. ఇప్పుడు గోసపడుతున్నరు’ అని కేసీఆర్ పేర్కొన్నారు. ‘అప్పుడు ఇట్లనే అయితదని చెప్పినం. రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటరని, మిమ్మల్ని ముంచతరని అప్పుడే చెప్పిన. తులం బంగారం ఇస్తానంటే వీళ్ల సంగతేందో చూద్దామని ప్రజలు ఓట్లు వేసింద్రు. ఇప్పుడు మొదటికే మోసమైందని బాధపడుతున్నరు’ అని ఉదహరించారు. పదేండ్లలో రైతులు బాగుపడ్డరని, రైతుబంధు పైసలు పడితే ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఇప్పుడు అన్నీపోయి గంగలో కలిశాయని మండిపడ్డారు. ‘ఇప్పుడు వాళ్లు ఎంత ఇస్తారో భగవంతుడికే తెలుసు. అది ఇచ్చినా మోసమే.. ఎన్నికల కోసమే’ అని విమర్శించా రు. కరోనా సమయంలో రాష్ట్రానికి రూపాయి ఆదాయం రాకపోయినా వ్యవసాయం ఆగొద్దని, రైతులను నిలబెట్టాలని నాలుగైదు పథకాలను తీసుకొచ్చి కాపడుకుంటే రైతులు గౌరవంగా బతికారని గుర్తుచేశారు.

రైతుబీమాతో గుంటభూమి ఉన్నవారికి చిన్న రైతులకు సాయం అందిందని, గొర్రెల కాపర్లకు గొర్లు, మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు ఇట్లా అన్ని వర్గాల వారిని ఆదుకున్నామని వివరించారు. అందరూ పైకి రావాలనే ఉద్దేశంతో పథకాలు తెచ్చామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచీ ముస్లిం ఓట్లు వేయించుకొని వాళ్లకు ఏమైనా చేసిందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే వారి ని గుర్తించి ఇమాంలకు, మౌజంలకు గౌరవ వేతనం ఇచ్చామన్నారు. ‘మైనార్టీ, గిరిజన, ఎస్సీ, బీసీ పిల్లల కోసం ఎంతో మంచి గురుకులాలను ఏర్పాటు చేస్తే అద్భుతంగా చదువుకున్నారు. ఇప్పుడు గురుకులాల్లో పురుగులన్నం, విషాహారంతో భోజనం పెట్టడంతో కడుపునొప్పితో బాధపడుతున్న పిల్లలను తల్లిదండ్రులు తీసుకపోతున్నరు’ అని వాపోయారు.

సంగమేశ్వర-బసవేశ్వర కోసం దండయాత్ర

‘గోదావరి నుంచి నీళ్లు తెచ్చుకున్నం. మంచి నీళ్లు తెచ్చుకున్నం. జహీరాబాద్ నియోజకవర్గంలో సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ఆపి రైతులను ఎందుకు ఇబ్బంది పెడుతున్నది?’ అని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని ప్రక్రియలూ పూర్తిచేసి కాంట్రాక్టర్లు పనులు చేస్తుండగా కాంగ్రెస్ వచ్చి ఆ టెండర్లను ఎందుకు ఆపిందని ప్రశ్నించారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలను ఎందుకు నిలిపివేసిందని, ఎవరి కోసం నిలిపివేసిందని నిలదీశారు. రెండు నియోజకవర్గాల ప్రజలను సమీకరించి హరీశ్‌రావు పెద్ద ఎత్తున సంగమేశ్వర-బసవేశ్వరపై దండయాత్ర చేయాలని పిలుపునిచ్చారు. ‘మనం ప్రత్యక్ష ప్రజాపోరాటాలు లేవదీసి కచ్చితంగా ప్రభుత్వం మెడలు వంచి సంగమేశ్వర-బసవేశ్వరను సాధించాలె.

అటువంటి పోరాటానికి నేను కూడా మీతోనే ఉంటా’ అని తేల్చిచెప్పారు. కొట్లాడితేగాని రాదని, కొట్లాట తప్పదని, కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందని, దీనికి కూడా ప్రజలు విజృంభించాలని పిలుపునిచ్చారు. సంగమేశ్వర-బసవేశ్వరకు నీళ్లు రావాల్సిందేనని డిమాండ్ చేశారు. లక్షాయాభైవేల ఎకరాలకు నీళ్లు వస్తాయని, పంటలు పండితేనే మనం బతుకుతామని చెప్పారు. అందోల్‌లో కూడా 70-80 వేల ఎకరాలున్నాయని అక్కడి మంత్రి ఏం చేస్తున్నాడని నిలదీశారు. ‘మీకు ముఖ్యమంత్రి, మంత్రి పదవులు ఎందుకు? పది మందికి మేలు చేయడానికా? లేక తమాషా చేయడానికా?’ అని నిలదీశారు. ‘వీళ్ల మెడలు వంచి అన్నీ సాధించుకొవాలంటే మీరు పోరాటానికి సిద్ధం కావాలి’ అని పిలుపునిచ్చారు. ‘ప్రాజెక్టుల ద్వారా సాగు నీళ్లు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగు నీళ్లను ఇచ్చుకున్నం. నీటి తీరువా రద్దు చేసినం. చెరువులు బాగు చేసినం, మల్లన్నసాగర్ వంటి ఎన్నో రిజర్వాయర్లు నిర్మించుకున్నం. రైతు బీమా వంటి పథకం పెట్టి గుంట భూమి ఉన్న రైతు చనిపోయినా అతడి కుటుంబాన్ని ఆదుకున్నం’ అని కేసీఆర్ వివరించారు.

14 నెలలు ఓపిక పట్టినం..

‘ఓపిక పట్టేకాడికి పట్టినం.. ఇప్పటికి 14 నెలలైంది. ప్రజల కోసం ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధంగా ఉండాలె’ అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ‘బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసం.. తెలంగాణను సాధించి, వచ్చిన తెలంగాణను లైన్‌లో పెడితే ఈ దరిద్రులు వచ్చి నాశనం పట్టిస్తున్నరు. తెలంగాణను కాపాడుకోవాలంటే మళ్లీ మీరు కథానాయకులు కావాలె’ అని ఉద్బోదించారు. ‘ప్రాణం పోయినా సరే.. తెలంగాణకు రక్షకులం మనమే. తెగించి కోట్లాడాల్సిందే. కోట్లాడి తీరాల్సిందే’ అని తేల్చిచెప్పారు. ఒకవేళ రాష్ట్రవ్యాప్తంగా కదలాల్సి వస్తే తాను పిలుపునిస్తానని పేర్కొన్నారు. అవసరమైతే ప్రత్యక్ష ప్రజా పోరాటాలను లేవదీసైనా మన ప్రాజెక్టులు, నీళ్లు సాధించుకోవాలని ప్రజలకు న్యాయం చేసే దాకా కోట్లాడాలని పిలుపునిచ్చారు.

ఫిబ్రవరి నెలాఖరులో బహిరంగసభ

‘తెలంగాణను సాధించిందే గులాబీ జెండా.. ప్రభుత్వంలో ఉండి దేశంలో ఎవరూ చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఇక ప్రజాసమస్యల విషయంలో నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించేది లేదు’ కేసీఆర్ హెచ్చరించారు. మోసం జరిగిందని.. ఆ మోసానికి ప్రజలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. ‘ఎక్కడి దాకా చేస్తారో చూద్దామని నాలుగు రోజులు చూసినం. కానీ ప్రజలు ఇబ్బంది పడుతున్నరని మనోళ్లందరూ చెప్తున్నరు. సంగమేశ్వర, బసవేశ్వర, పాలమూరు ఎత్తిపోతల పథకాలను అక్కన్నే పెట్టింద్రు.. కాళేశ్వరంను అట్లనే ఎండబెడుతున్నరు.. ఏదన్న చేయాలని కోరుతున్నరు’ అని చెప్పారు. ఫిబ్రవరి నెలారులోగా బహిరంగ సభ పెట్టి తెలంగాణ శక్తిని మరోసారి చూపిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనను సమీక్షిస్తామని, భవిష్యత్తు కోసం కోట్లాటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కోటి రూపాయల భూమిని యాభై లక్షలకు కూడా అడిగేవారు లేరని, ఇది ఒక్కరి బాధ కాదని, అంతటా ఇదే పరిస్థితి ఉన్నదని వాపోయారు. ప్రతి ఒక్కరూ భూముల ధరలు పోయినందుకు బాధపడుతున్నారని, మారుమూల గ్రామంలో కూడా ఎకరానికి నలభై, యాభై లక్షలు ఉండెనని, ఇప్పుడు సగాని సగం పడిపోయి నాశనం చేశారని మండిపడ్డారు. ఇలాగే వదిలిపెడిడే నాశనం మవుతుందని, దొరికితే కొడుదామన్నంత కోపంతో ప్రజలు ఉన్నారని చెప్పారు.

కాగ్ నివేదికే నిదర్శనం

కాంగ్రెస్ తెలివితక్కువ తనానికి కాగ్‌నివేదికే నిదర్శనమని కేసీఆర్ పేర్కొన్నారు. కాగ్ నివేదిక ప్రకారం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుడు ఆదాయం కంటే 13 వేల కోట్ల ఆదా యం తగ్గిందని, అది మార్చి నాటికి 15 వేల కోట్లకు చేరుతుందని చెప్పిన విషయాన్ని ఉదహరించారు. ‘నాలుగైదు నెలలైతే జీతాలు పెం డింగ్ పెడుతరు. ఇంకా కొంత కాలం గడిస్తే రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఒడిదొడుకులను ఎదురొంటుందని ఆర్థిక నిపుణులు తెలియజేస్తున్నరు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ కూడా సరిగ్గా ఇస్తలేరు’ అని కేసీఆర్ పేరొన్నారు. ఇట్లనే వదిలేస్తే ఇంకా ఆగం చేస్తారని, వీళ్ల మెడలు వంచాల్సిందేనని, ప్రజా పోరాటాల్లో తాను కూడా పాల్గొంటానని కేసీఆర్ తేల్చిచెప్పారు.

కేసీఆర్‌పై ప్రజల అచంచల అభిమానం : హరీశ్

140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ఎర్రవల్లికి వచ్చారంటే కేసీఆర్‌పై ఎంత అభిమానం ఉన్నదో ఇది నిరూపిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరీశ్ మాట్లాడుతూ గతంలో కూడా చాలా సందర్భాల్లో కేసీఆర్‌ను కలిసేందుకు తనను, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావును ప్రత్యేకంగా సమయం ఇప్పించాలని జహీరాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు అడిగినట్టు గుర్తుచేశారు. ప్రతేక్యంగా ఈ రోజు మీకే సార్ సమయం ఇచ్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా పరమేశ్వర్ పాటిల్ వారితో పాటు 140 కిలోమీటర్లు ఐదురోజుల పాటు పాదయాత్రగా వచ్చారంటే బీఆర్ఎస్ ఎంత బలంగా ఉన్నదో, ఎంతబలంగా వారు పనిచేస్తున్నరో చెప్పేందుకు ఉదాహరణ అన్నారు. కేసీఆర్‌పై ప్రజ లు, శ్రేణులకు ఉన్న అచంచల విశ్వాసాన్ని ఇది రుజువు చేస్తున్నదని కొనియాడారు.

140 కిలోమీటర్ల పాదయాత్రతో కేసీఆర్ వద్దకు

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను కలిసేందుకు జహీరాబాద్ నుంచి 140 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వచ్చిన పార్టీ నాయకులు, అభిమానులు ఎర్రవెల్లికి చేరుకున్నారు. ‘తెలంగాణ జాతిరత్నాలు మీరు. బీఆర్ఎస్‌కు పట్టుగొమ్మలు మీరు. మీ కష్టం వృథాపోదు’ అని కేసీఆర్ పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా పాదయాత్ర నిర్వహించిన మాజీ సర్పంచులు పరమేశ్వర్ పాటిల్, బోయిని చంద్రయ్య, పార్టీ నాయకులు సంగమేశ్వర్, ప్రశాంత్, బోయిని శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు పార్టీ అధినేతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు మాణిక్‌రావు , సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది మన ప్రభుత్వమే

రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ సొంతంగా చేసుకున్న సర్వేనే ఇందుకు నిదర్శమని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లు చేయించుకున్న సర్వేలో 75శాతం మంది బీఆర్ఎస్ పాలనే బాగుందని పేర్కొన్న విషయాన్ని ఉదహరించారు. వందకు వంద శాతం ఇప్పటికే ప్రజలు నిర్ణయానికి వచ్చారని, తప్పకుండా రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తేల్చిచెప్పారు. అందులో ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదన్నారు. ‘బీఆర్ఎస్ విజయం కేవలం పార్టీ విజయం కాదు. తెలంగాణ రైతుల విజయం. పేదల విజయం’ అని కేసీఆర్ స్పష్టంచేశారు.

కరెంట్ కథ మొదటికి

కాంగ్రెస్‌తోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని, కరెంట్ కథ మళ్లీ మొదటికే వచ్చిందని కేసీఆర్ ఆవేదన చెందారు. మార్చి, ఏప్రిల్‌లో ఏం జరుగుతుందో తెలియకుండా ఉన్నదని, కనీసం మంచినీళ్లు కూడా సరిగ్గా ఇస్తలేరని వాపోయారు. ఎవరైనా గట్టిగా నిలదీస్తే పోలీసులకు పట్టిస్తున్నారని, రాజ్యం అంటే ఇట్లనే ఉంటదా? అని నిప్పులు చెరిగారు.

అందరి మంచికోసం పాటుపడేది బీఆర్ఎస్సే.. మనకు కులం లేదు మతం లేదు జాతి లేదు. తెలంగాణలో ఉన్న ప్రతి బిడ్డా మన బిడ్డే. ప్రాణం పోయినా సరే తెలంగాణకు రక్షకులం మనమే. తెగించి కోట్లాడాల్సిందే. కోట్లాడి తీరాల్సిందే.. అవసరమైతే ప్రత్యక్ష ప్రజా పోరాటాలను లేవదీసైనా సరే.. మన ప్రాజెక్టులు, నీళ్లు సాధించుకోవాలె. ప్రజలకు న్యాయం జరిగేదాకా కోట్లాడాలె. -కేసీఆర్

## భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికశక్తిగా

# నిలుపుతాం

ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది.

చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. భారతీయులు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు దగ్గర్లోనే ఉంది. భారత మహిళలు ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తున్నారు. విద్యా రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మారుస్తాం. ఇండియా ఏఐ మిషన్‌ను ప్రారంభించాం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం. స్పోర్ట్స్ నుంచి స్పేస్ వరకూ భారత్ దూసుకుపోతోంది. ఎంఎస్ఎమ్ఈల కోసం క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చాం. ఇ-గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం. పౌర విమానయాన రంగం అభివృద్ధి చెందుతోంది.

పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాం. పోలవరం నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సైబర్ సెక్యూరిటీలో సమర్థత పెంచుతున్నాం. దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు పని చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పుగా మారాయి. దళితులు, వెనకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు అందిస్తున్నాం. ఆదివాసీ ప్రాంతాల్లో 30 వైద్య కళాశాలలు ప్రారంభించాం. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి తెచ్చాం. ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పెరుగుతున్న క్యాన్సర్ కేసుల దృష్ట్యా ఔషధాలపై కస్టమ్స్ సుంకం తగ్గించామని” చెప్పారు.

## వికసిత్ భారత్‌కు

# ఊతమిచ్చేలా బడ్జెట్

ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈరోజు నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. తొలి విడతలో మొత్తం 9 రోజులపాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే మలి విడత బడ్జెట్ సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరుగుతాయి. మలి విడతలో మొత్తం 18 రోజుల పాటు బడ్జెట్ సమావేశాల నిర్వహణ ఉంటుంది. రేపు (శనివారం) ఉదయం 11 గంటలకు లోకసభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సోమవారం( ఫిబ్రవరి 3) ఉభయసభల్లోనూ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై చర్చ జరుగనుంది.

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్.. సుప్రీం కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 31: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టులో ‘శుక్రవారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ జార్జి మైస్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. హైకోర్టు నాలుగు నెలల్లో ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని గత ఏడాది మార్చిలో చెప్పినా ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదని కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని న్యాయవాది తెలిపారు.

ఈ వ్యవహారంలో ఇప్పటికే ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చామని అసెంబ్లీ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి.. కోర్టుకు చెప్పారు. నిర్ణయం తీసుకోవడానికి స్పీకర్ ఎమ్మెల్యేలకు తగిన సమయం ఇవ్వాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రోహత్గి గుర్తు చేశారు. “బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవడానికి... మీ దృష్టిలో తగిన సమయం అంటే ఎంత? రీజనబుల్ టైమ్ అంటే.. మహారాష్ట్ర తరహాలో శాసనసభ గడువు ముగిసేవరకా ?” అంటూ తెలంగాణ స్పీకర్‌ను సుప్రీం ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. స్పీకర్‌ను అడిగి నిర్ణయం చెపుతామని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఎంత సమయం కావాలో మీరే స్పీకర్‌ను కనుక్కొని చెప్పాలని రోహత్గికి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం సూచించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి సుప్రీం కోర్టు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావుపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, వివేకానంద ఈ పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి కడియం, దానం నాగేందర్ , తెల్ల వెంకటరావు సహా పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. దీనిపై జస్టిస్ బి ఆర్ గవాయి, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తెల్లం, కడియం, దానంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ కనీసం నోటీసు ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## మార్చిలో స్థానిక సంస్థల ఎన్నికలు ?

అవుతుందని తెలుస్తోంది. మార్చి ఐదో తేదీ నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ఉన్నందున్న మార్చి ఐదో తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలుస్తోంది.

రవీంద్ర భారతిలో గద్దర్ 77వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ%

%గద్దర్ ఎప్పుడూ కుటుంబం కంటే సమాజ శ్రేయస్సు కోసమే పని చేశారని%% గద్దర్ చివరి శ్వాస వరకూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజానికి స్ఫూర్తిగా నిలిచేలా గద్దర్ అవార్డు రావాలన్నారు. గద్దర్ పేరు మీద అవార్డు ఇవ్వడం.. ప్రతి సంవత్సరం ఆయనను స్మరించుకోవడమే అని అన్నారు.


గద్దర్ అవార్డుల బాధ్యతను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు అప్పగించామని అన్నారు. పద్మ అవార్డులు ఇవ్వాలని ఐదుగురి పేర్లు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశామని గుర్తుచేశారు. గద్దర్, గోరటి వెంకన్న, చుక్కా రామయ్య, అందెశ్రీ, జయధీర్ తిరుమలరావు పద్మ అవార్డులు ఇవ్వాలని ప్రతిపాదిస్తే.. కనీసం ఒక్క పద్మ అవార్డు కూడా ఇవ్వలేదరని మండిపడ్డారు. రాష్ట్రం ప్రతిపాదించిన పేర్లను కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గద్దరన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం ఉన్న ప్రాంతానికి గద్దర్ పేరు పెడతామన్నారు. కేంద్రంలో మా ప్రభుత్వం రాగానే రాహుల్ గాంధీతో మాట్లాడి గద్దర్ కు పద్మ అవార్డు తీసుకువస్తామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# తెలంగాణలో డేర్ అండ్ డైనమిక్ ఉమెన్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి.

**మహిళ అని చూడకుండా ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదురు నిలబడ్డారు.**
**కొత్తగూడెంను ఐదేండ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారు.**
**పదవులు శాశ్వతం కాదు... చేసిన పనులే శాశ్వతం..**
**కాపు సీతాలక్ష్మిని శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించిన కేటీఆర్**
**పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం ఉంటుంది**
**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**







**హైదరాబాద్ / జనవరి 31 /అక్షరం న్యూస్ -**
తెలంగాణలో డేర్ అండ్ డైనమిక్ ఉమెన్ కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అని, మహిళ అని చూడకుండా ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదురు నిలబడ్డారని, అవిశ్వాసం పెట్టి పదవి నుంచి తొలగించాలని చూసినా తన దృఢమైన సంకల్పంతో తిరిగి ప్రథమ పౌరురాలుగా నిలిచారని, వందల కోట్ల నిధులతో కొత్తగూడెంను ఐదేండ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారని, 2020 నుండి 2025 కాలంలో మున్సిపల్ పాలక మండలిలో ఉండడం ఎంతో అదృష్టమని, పదవులు శాశ్వతం కాదు... చేసిన పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని, బిఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగలేదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పదవి కాలం పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లకు సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని కేటీఆర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని, స్వరాష్ట్రం సాధించుకున్న పదేండ్లలో మున్సిపాలిటీలను ఎంతో సుదరంగా తీర్చిదిద్దామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్‌పర్సన్‌గా కాపు సీతాలక్ష్మి ఎంతో శ్రమించారని, ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకని నిలబడి వారికి చెంపపెట్టులా అభివృద్ధి చేసి చూపించారన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ సమస్యలపై మున్సిపల్ శాఖా మంత్రిగా పనిచేసిన కాలంలో నిధుల కోసం అవకాశం దొరికనప్పుడల్లా కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో పాటు కాపు సీతాలక్ష్మి అడిగేవారని, అలా పట్టుబట్టి నిధులు సాధించి నేడు రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దారన్నారు. దీనిలో భాగంగానే ఎన్నో అవార్డులు సైతం అందుకున్నారన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారని, పార్టీని నమ్ముకున్న వారికి సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. మాజీ చైర్‌పర్సన్ కుమారుడి వివాహానికి రాలేకపోయాయని, తప్పకుండా ఇంటికి వస్తానని తెలిపారు. కాగా సన్మాన కార్యక్రమంలో కాపు సీతాలక్ష్మి కోడలితో కలిసి ఇద్దరిని సత్కరించారు. అనంతరం కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించి సహకరించిన మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీల మాజీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వనమానగర్'కు చెందిన 30 కుటుంబాలు సిపిఐలో చేరిక..

**-అర్హులందరికీ సంక్షేప పథకాల అమలుకు కృషి జరుగుతోంది...**
**- ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలి...**
**- పెదలను నిర్వాసితులను చేసే చర్యలను సింగరేణి యాజమాన్యం మానుకోవాలి...**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**






**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / జనవరి 31 / అక్షరం న్యూస్ -**
స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులుగా ఉన్న ప్రతి కుటుంబానికి చేర్చే విధంగా కృషి జరుగుతోందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శుక్రవారం చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి 'వనమానగర్'కు చెందిన 30 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరాయి. వీరికి ఎర్రకండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రతి పేదకుటుంబానికి చేరాలన్నదే కంమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని అందుకోసం ప్రభుత్వంపై పోరాడేందుకు వెనుకాడబోమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇతర సంక్షేమపథకాలకోసం దరఖాస్తు చేసుకున్న వారిపేర్లు రాజకీయాలకు తావులేకుండా జాబితాలో చేర్చి పథకాలు అందించాలని, అధికారులు ఈ అంశంపై ప్రేత్యేక ద్రుష్టి సారించాలన్నారు. సింగరేణి స్థలాలపేరుతో పేదల ఇండ్లను ఖాళీచేసి నిర్వాసితులను చేసే చర్యలను సింగరేణి యాజమాన్యం మానుకోవాలని, సంస్థకు అవసరం లేని స్థలాలను ప్రభుత్వానికి అప్పగించి పేదలకు న్యాయం చేయాల కోరారు. సింగరేణి నిర్వాసిత కుటుంబాలకు ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారంతోపాటు ప్రత్యామ్నాయ గృహ వసతి కల్పించే బాధ్యత సింగరేణి యాజమాన్యానిదేనన్నారు. పార్టీలో చేరుతున్న నూతన సభ్యులు ప్రజలకు సేవలందించాలని సూచించారు. సిపిఐలో చేరిన ముఖ్యుల్లో దొమ్మేటి శ్రీనివాస్, తోట నవీన్, బోళ్ల సాయికుమార్, గుండ్ల రమేష్, తమ్మిశెట్టి సురేష్, వేముల నాగమణి, తోట స్వరూప తదితరులు వున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, ఎస్ నాగేశ్వర్ రావు, నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, మల్లేష్, తిరుపతి, మన్నెం భాస్కర్, కట్టా శంకర్, ఉదయ్, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాల లో విన్నూతనంగా నిజాయితీ షాప్ ప్రారంభం..






## నిజాయితీ కన్నా గొప్ప వారసత్వం ఏది లేదు.. యోగ రాంకీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ జనవరి 31(అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నారాయణ పాఠశాల లో శుక్రవారం విన్నూతనంగా 'హానెస్టీ షాప్ (నిజాయితీ షాప్) ను నారాయణ పాఠశాలల ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వేములపల్లి స్వాతి లక్ష్మి , ఖమ్మం జోన్
ఏ. జి. ఎం సూరపనేని యోగ రాంకి ప్రారంభించారు.

ప్రస్తుత ప్రపంచంలో నిజాయతీకి చోటు ఉందా, ఈ ప్రశ్న అడిగితే ఎక్కువ శాతం మంది నుంచి లేదనే సమాధానమే ఎదురయ్యే అవకాశం ఉందని, ఇలాంటి భావనను తొలగించడానికి, విలువలతో కూడిన విద్యతో పాటు నిజాయితీతో కూడిన విలువల గురించి ఆచరణాత్మకంగా చెప్పేందుకు నారాయణ పాల్వంచ శాఖలో తమ విద్యార్థులకు విన్నూతనంగా 'హానెస్టీ షాప్ అనే నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టామని నారాయణ పాఠశాలల ఖమ్మ జోన్ ఏ.జి.ఎం సూరపనేని యోగ రాంకి తెలిపారు .

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణ పాఠశాలల ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వేములపల్లి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ఉన్నతమైంది. ఈ సమయంలో నేర్చుకున్న విషయాలే జీవితాంతం విద్యార్థిని నిలబెడతాయని,. విలువలతో కూడిన విద్యను నేర్చుకుని, విద్యార్థి ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రతి తల్లి దండ్రులు కోరుకుంటారని, అలాంటి మంచి పాఠశాలలను ఎంపిక చేసి అందులో చదివిస్తారని, ప్రస్తుత సమాజంలో విలువలను నేర్పించే శాతం తగ్గిపోయిందని, తమ నారాయణ పాఠశాలలోని విద్యార్థులకు నిజాయితీ, విలువలను నేర్పించాల్సిన ఆవశ్యకత గుర్తించి 'హానెస్టీ షాప్ ను విద్యార్థుల్లో నిజాయితీని పెంపొందించే ప్రయత్నంగా ప్రారంభించామని తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహరావు మాట్లాడుతూ 'హానెస్టీ షాప్ లో సేల్స్‌మ్యాన్ ఉండరని, విద్యార్థులు తమకు ఇష్టమైన వస్తువులను ఎంపిక చేసుకొని, టేబుల్‌లపై ఉంచిన బాక్స్‌లో వస్తువుకు ప్రదర్శించబడిన ధరల జాబితా ఆధారంగా చెల్లించవచ్చు అని




ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించడంలో తల్లితండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఖమ్మం నారాయణ పాఠశాలల ఇసిసి వినోద లక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, నైతికవిలువలు వంటి మంచి లక్షణాలను విద్యార్థులలో వృద్ధి చెందడానికి నిజాయితీ షాప్ ఉపయోగపడుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఈ-డ్స్ కోఆర్డినేటర్ నీలిమ, సాఫ్ట్ స్కిల్ ఆర్.ఎస్.టి లక్ పతి, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్లు నరేష్, యెస్వంత్, ఈ-టెక్నో ఎడి రామకృష్ణ, ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ, మల్లేష్, సుజిత్, అనూష, దీప్తి, కీర్తి, ప్రీతీ, సురేష్ , రమేష్, రత్నం, శైలజ, కళ్యాణి, రహీమా, శ్రీలత, అలియా, నాగరాణి, ఉషా , అఫ్రీన్, జాహ్నవి, జి.అనూష, నిఖిల, కావ్య, స్రవంతి, సరిత, స్వాతి, దుర్గా ప్రసాద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కూసంపూడి మహేష్ ని సన్మానించిన తల్లాడ బి ఆర్ ఎస్ యువజన నాయకులు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/31 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ గా సేవలు అందించిన కూసంపూడి మహేష్ శుక్రవారం మాధురి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమంలో తల్లాడ మండల
బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి (ఎస్ ఎస్ రెడ్డి), తల్లాడ టౌన్ బి. ఆర్. ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగసాని శ్రీను, తల్లాడ మండల బి. ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం పమ్మి కృష్ణారావు పాల్గొని కూసంపూడి మహేష్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడా రాణికి కి నివాళ్లులు అర్పించిన సిఐ సాగర్..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 31 (అక్షరంన్యూస్)**
వైరా మండల పరిధిలోని విప్పలమడక గ్రామానికి మేడా రాణికి వైరా సిఐ నున్నావత్ సాగర్ నివాళు లు శుక్రవారం అర్పించారు. దిశ వైరా నియోజకవర్గ ఇంచార్జి మేడాసంపత్ మాతృమూర్తి మేడా రాణి (57) ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైరా సీఐ నున్నావత్ సాగర్ శుక్రవారం విప్పలమడక గ్రామానికి వెళ్లి మేడా రాణి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళ్లులు అర్పించారు. అనంతరం మృతిరాలి భర్త మేడా శ్రీనివాససరావు, కుమారుడు, దిశ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ మేడా సంపత్ లను సీఐ సాగర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మేడా సూర్యప్రసాద్, ముదిగొండ్ల మహేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు దోహదపడతాయి..

**విద్యార్థులు పరీక్షల ద్వారా**
**మానసిక ధైర్యాన్ని పెంపొందించుకోవాలి...**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 31( అక్షరంన్యూస్)**
విద్యార్థులలో ప్రతిభని,సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని విద్యార్థులు ప్రతిభా పరీక్షలు ద్వారా మానసిక ధైర్యాన్ని పెంచుకుని ఒత్తిడిని తగ్గించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు.
స్థానిక శుక్రవారంనాడు పదవ తరగతి జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం లో మొట్ట మొదటి విద్యార్థి సంఘం, స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించి, ఎందరినో అత్యున్నత మేధావులుగా తీర్చిదిద్దిన ఏకైక.విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారమైద్వేయంగా ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందని అన్నారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు
ఏఐఎస్ఎఫ్ చేస్తున్న కృషిని అందరు అభినందించాలని,జిల్లా వ్యాప్తంగా ఉన్న పదవ తరగతి విద్యార్థులు ఏఐఎస్ఎఫ్ టేలెంట్ టెస్టులో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాన్ని పోగొట్టేందుకే జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ
టెస్ట్ ను విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ను రూపొందించామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే
ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అయన కోరారు..ఈ కార్యక్రమంలో.. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్. జిల్లా సహాయ కార్యదర్శులు నాగుల మేర. శివ నాయక్ వంశీ హరికృష్ణ గోపి తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఎస్సై కోటయ్య సతీమణి దశదిన కర్మ కు హాజరైన...విశ్రాంత పోలీసు అధికారుల సంఘం బాధ్యులు.

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 31 (అక్షరంన్యూస్)**
ఇటీవల రిటైర్డ్ ఎస్ఐ చుంచు కోటయ్య సతీమణి స్వరూప రాణి హృద్రోగముతో ఆకస్మికంగా మరణించిన సందర్భంగా, శుక్రవారం తిమ్మక్కపేటలో జరిగిన దశదినకర్మలకు పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ మరియు గౌరవాధ్యక్షులు లావుడియా రాములు నాయక్ ఎక్స్ ఎమ్మెల్యే వైరా, సంఘ సభ్యులు రిటైర్డ్ సీఐ నాగయ్య రిటైర్డ్ ఎస్ఐలు కర్నాటి సోమయ్య, సంజీవరావు, జైకర్ బాబు, శంతన్, కుటుంబరావు, రత్నం, సత్యనారాయణ, ప్రభాకర్, రాజమౌళి, ఖాసీమ్, పల్లెపాడు సత్యనారాయణ మొదలగు వారు పాల్గొని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, విశ్రాంత ఎస్సైకి
ధైర్యం చెప్పి, ఆయన సతీమణి స్వరూపారాణి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషములు మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినారు. ఈ సందర్భంగా
అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణలు మాట్లాడుతూ విశ్రాంత పోలీసు అధికారుల మరియు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకై ప్రతినెల ఉచిత వైద్య శిబిరం స్తంభాద్రి హాస్పిటల్, ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని దానిలో విధిగా విశ్రాంత పోలీసులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని తమ ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని కోరారు.



# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

**ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించి,జ్ఞాపికలు అంద చేసిన సిపి**

**అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం : పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు పోలీసు అధికారులను ఈరోజు రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఏడుగురు పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన లిఎస్. సుందర్ రావు, ఏ ఆర్ ఏసీపీ. 1985 .సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా 1991 సంవత్సరం హెడ్ కానిస్టేబుల్ గా, 1998 సంవత్సరం అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా, 2005 సంవత్సరం రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా,. 2011 సంవత్సరం రిజర్వ్ ఇన్స్పెక్టర్ గా అదేవిదంగా ఏ ఆర్ ఏసీపీ గా 2019 లో పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రిమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి 39 సంవత్సరాల,09 నెలల, 1 డే విధులు విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది.పోలీసు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచి 33 క్యాష్ రివార్డులు, 01- కమాండేషన్, 24-%+ాజు% లు, 02- %మీాజు%, సేవా పతకాలు -02, శౌర్య పతకాలు -02, ప్రశంసా పత్రం-01 సాధించడం జరిగింది.అదేవిదంగా లిశారదా మహిళ సబ్ ఇన్స్పెక్టర్లి, గారు. 1982 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి మహిళ కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా ఎదిగి ఎస్ఐ గా పదోన్నతి పొంది సర్వీసులోని 42 సంవత్సరముల 01 నెల విధులను నిర్వర్తించడం జరిగింది.పోలీసు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరచి సేవా పతకం-01, ఉత్తమ సేవా పతకం -01, క్యాష్ రివార్డులు -04 లు సాధించడం జరిగింది.లి

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ......లి గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు వామన మూర్తి , సంపత్, ఆర్ ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్, సరిత, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్ ఫార్మర్ కాపర్ వైర్ చోరీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 31:**

దుండగులు ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేసి కాపర్ వైరును దొంగిలించిన సంఘట మండలంలోని మాదారం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. మాదారం గ్రామంలో మారబోయిన రాజు వ్యవసాయ క్షేత్రంలో ఉన్న విద్యుత్తు ట్రాన్ ఫార్మర్ గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టి అందులోని కాపర్ వైరును దొగిలించారు. దీంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం వల్ల రైతులు వరి పంటకు నీరు అందించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాగా గ్రామస్తులు పోలీస్ లకు ఫిర్యాదు చేశారు

## వైష్ణవి రెస్టారెంట్ ప్రజారోగ్య శాఖ తనిఖీలు 10000 జరిమానా





**జ్యోతి నగర్ ఎన్ టి పి స జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు శుక్రవారం ఐ బి కాలనీ లోని వైష్ణవి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తనిఖీలు నిర్వహించి నాణ్యతా ప్రమాణాలు పాటించని అపరిశుభ్ర ఆహార పదార్థాలు గుర్తించి పది వేల రూపాయల జరిమానా విధించారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సిబ్బంది శ్రీకాంత్ , శ్రావణ్ , ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గా వెంకటస్వామి నియామకం



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా నాయిని వెంకట స్వామి భాధ్యతలు స్వీకరిం చారు. డోర్నకల్ మునిసిపల్ కమీషనర్ గా పని చేస్తున్న ఆయనను రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన రామగుండం లో రిపోర్ట్ చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు.

# ఎక్సైజ్ అకాడమీ సందర్శించిన మంత్రి జూపాలి కృష్ణారావు





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :**

రాష్ట్ర ఎక్సైజ్ అకాడమీ దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎక్సైజ్ అకాడమీని ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తజ రిజ్వి, అబ్కారి కమిషనర్ చెవ్వూరు హరి కిరణ్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను అకాడమీ డైరెక్టర్ అజయ్ రావు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అకాడమీలో శిక్షణ పొందుతున్న 129 మంది మహిళ ట్రైనింగ్ కానిస్టేబుల్ తో కాసేపు ముచ్చటించారు. అకాడమీలో వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నో కష్టాలను ఉద్యోగాన్ని సాధించారని గుర్తు చేశారు. అలాంటివారు సమాజ హితం కోసం నిరంతరం పనిచేయాలని సూచించారు. ఈ మేరకు రాష్ట్రంలో మాదకద్రవ్యాలను అరికట్టేందుకు పనిచేయాలని సూచించారు. సమాజ హితం కోసం పనిచేస్తే ప్రభుత్వం సైతం వారికి అండగా నిలుస్తుందని తెలిపారు.

## రాష్ట్రస్థాయి అర్చరీ లోఒక సిల్వర్, రెండు కాంస్య మెడల్స్ సాధించిన ఆర్ఐ సంపత్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కరీంనగర్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో కాళేశ్వరం జోన్ తరుపున ప్రాతినిధ్యం వహించి రామ గుండం పోలీస్ కమీషనరేట్ లో ఆర్ఐ ఎం. టి. ఓ గా పనిచేస్తున్నటువంటి సంపత్ రాష్ట్రస్థాయి అర్చరీ లోని రికార్వ్ విభాగం లో ఒక సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స సాధించారు. అల్ ఇండియా పోలీస్ అర్చరీ టీమ్ కి ఎంపిక కావడం జరిగింది. మెడల్ సాధించిన సంపత్ గారిని రామగుండం పోలీస్ కమిషనర్ సి ఎం శ్రీనివాస్ అభినందించారు..

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :**

సీఎం రిలీఫ్ ఫండ్ లను పేద ప్రజలు సద్వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ సూచించారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీకి చెందిన జొన్నాడ శ్రీలత, పుప్పాలగూడ చెందిన రేణుకలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60 వేల చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు వాటిని ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేటాయిస్తుందని అన్నారు. గతంతో పోలిస్తే సీఎం రిలీఫ్ ఫండ్ లను ఎక్కువ మతంలో ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు, సీనియర్ నాయకులు పిట్టల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, విజయ్ రెడ్డి, సంపత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం - తెలంగాణలో ఎన్టిపిసిలోకి హృదయపూర్వక వీడ్కోలు








**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి-రామగుండం %ఆ% తెలంగాణలోని ఆపరేటర్ ఉద్యోగి ఏ ఐలయ్య పదవీ విరమణ కార్యక్రమం యాజమాన్యం శుక్రవారం నిర్వహించింది. ఎన్టిపిసి లో ఆయనకు పనిచేసిన శాశ్వత అనుబంధాన్ని గుర్తుచేసుకోవడానికి మరియు దాదాపు 34 సంవత్సరాల తన సేవలో గడిపిన అందమైన మరియు చిరస్మరణీయ క్షణాలను గుర్తుచేసుకోవడానికి టౌన్షిప్‌లోని అంబేద్కర్ పార్క్‌లో నిర్వహించిన చెట్ల పెంపకంతో కార్యక్రమం ప్రారంభమైంది. సంస్థ యదాద్రి ప్రాజెక్ట్స్ సమంత ఆయనను ఘనంగా సత్కరించారు. మొమెంటో బహుకరించారు.చెట్ల పెంపకం తర్వాత, అడ్మిన్ బిల్డింగ్ ఆడిటోరియంలో పదవీ విరమణ కార్యక్రమం జరిగింది, జనరల్ మేనేజర్లు, సంబంధిత విభాగాల అధిపతులు మరియు యూనియన్ నాయకుల కృష్ణయ్య రాజేశ్వర్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు ఉద్యోగుల పదవీ విరమణ సందర్భంగా వారిని సత్కరించారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగి కుటుంబ సభ్యులందరూ కూడా ఎంతో ఆనందం మరియు ఉత్సాహంతో పాల్గొన్నారు.

ఆయన పదవీ విరమణ తర్వాత జీవితానికి శుభాకాంక్షలు, జ్ఞాపికలు మరియు శుభాకాంక్షలతో పదవీ విరమణ కార్యక్రమం ముగిసింది.

# ఎన్ టి పి స ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి స పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఎన్టిపిసి పట్టణ చిలుకలయ్య గుడిలో అమ్మవారికి మహిళలు విశేష పూజలు నిర్వహించి, ఒడిబియ్యం నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రావికంటి అంజయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారికంగా కన్యక పరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తుందని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మరియు కొత్తగా జరగబోయే మహాసభ అధ్యక్షులు నూతన ఎలక్షన్లలో గెలిచిన అధ్యక్షుడు ఇట్టి విషయాన్ని పరిగణంలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గంప మల్లేశం, అధ్యక్షులు రావికంటి అంజయ్య, క్యాషియర్ రావికంటి హరీష్, వీఆర్వో గౌరీశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రావికంటి శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య సంఘం మహిళలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -31(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు ముస్తాబాద్ నందు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ తెలంగాణ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులు అభిరుచిని , శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని విద్యార్థులు తెలిపారు అనంతరం టాలెంట్ టెస్ట్ లో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులను అభినందించారు. మండల స్థాయిలో జరిగిన సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంజి సాయి ప్రియ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ ముస్తాబాద్ ద్వితీయ స్థానంలో గంప మైథిలి జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ముస్తాబాద్ తృతీయ స్థానంలో ఎల్ గణేష్ జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ పోత్గల్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ ఫోరం మండల కన్వీనర్ మనోహర్ రాజమహమ్మద్ ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి డి రవీందర్ ఎం భూపతి రాములు వంశీధర్ సుధాకర్ జయశ్రీ నీరజ తదితరులు పాల్గొన్నారు

## అపన్న హస్తం కోసం వేడుకోలు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 31**



: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి సంవత్సరం పాటు వివిధ ఆస్పత్రులలో చికిత్స చేయించినప్పటికి ఆరోగ్యం కుదుట పడలేదు...చేతిలో ఉన్న డబ్బులన్ని ఖర్చయ్యాయి..ఇక చేసేదేమి లేక నిస్సహాయ స్థితిలో ఉన్న బాలుడిని ఇంటికి తీసుకోచ్చారు.. దేవునిపై భారం వేసి అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన గంధం రాజు పదమూడు సంవత్సరాల కుమారుడు యాకుబ్ సంవత్సరం క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. యాకుబ్ చికిత్స కోసం తండ్రి రాజు అప్పులు చేశాడు, డబ్బులు ఖర్చయ్యాయి తప్ప ఆరోగ్యం మాత్రం కుదుట పడలేదు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా పోవడంతో భగవంతునిపై భారం వేసి రాజు తన కుమారుడిని ఇంటికి తీసు కొచ్చాడు. తన కుమారుడి చికిత్స కోసం ఎవరైనా దాతలు ముందుకు వచ్చి.. ఆర్థిక సాయం అందించి ప్రాణ బిక్ష పెట్టాలని రాజు శోకతప్త హృదయంతో వేడుకుంటున్నాడు..

## భక్తిశ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -31(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం భక్తి శ్రద్దలతో నిర్వహించారు. మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ లో గల శివాలయంలో శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహానికి పంచామృత అభిషేకాలు కుంభమేళా నుండి త్రివే ణి సంగమం నుండి తీసుకువచ్చిన జలలతో వేద పండితులు నాగేంద్ర శర్మ ఆధ్వర్యంలో జలాభిషేకం, కుంకుమార్చన, సామూహిక పారాయణం. ప్రత్యేక పూజలు నిర్వహించారుభక్తి గీతాలాపనలతో వాసవి మాతను సేవించారు .జై వాసవీ మాతా నినాదాలు ప్రతిధ్వనించాయి. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో గందె రమేష్, చందా విజయ్ కుమార్, కూర సంతోష్, ,నార్ల శ్రీనివాస్, మేడిచెట్టి రాజు పప్పుల శ్రీనివాస్, గంప సుధాకర్, గందె కేశయ్య, ఇరుకుల రాజు, ఉప్పల చంద్రం దొంతుల దినేష్ తదితరు లు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచడం పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు ప్రతిరోజు ఒక పాఠశాలను తనిఖీ చేయాలి**

**పెద్దపల్లి ,ఓదెల మండలం కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, జనవరి -31 అక్షరం న్యూస్**



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచడం పై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు శ్రద్ధ పెట్టాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్ లో 36 కాంప్లెక్స్ హెడ్మాస్టర్లతో ,14 మండలాలలు మరియు పెద్దపల్లి ఓదెల మండలం ప్రాథమిక, ప్రాథమికోన్నత హెడ్మాస్టర్లతో ఎఫ్.ఎల్.ఎన్. మిడ్ లైన్ టెస్ట్ ఫలితాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, పాఠశాలల సమర్థ నిర్వహణ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పటిష్ఠ పర్యవేక్షణతోనే సాధ్యమవుతుందని అన్నారు . పాఠశాలల్లో గుణాత్మక విద్య మెరుగుపరచడానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణ గురించి కీలకమైన సూచనలు కలెక్టర్ అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ లలో రాసి, చదివే సామర్థ్యాలను పెంచాలని, గణితం లో కనీస సామర్థ్యం ఉండేలా దృష్టి సారించాలని అన్నారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రతిరోజు ఒక పాఠశాలను తనిఖీ చేసి విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వైస్ చైర్మన్ మాల నరసింహులు సన్మానం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి31/అక్షరం న్యూస్:-**

మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు,కౌన్సిలర్లు కు సన్మానం. అనంతరం అయిజ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో శుక్రవారం నా భార్య హైదరాబాద్ తెలంగాణ భవన్ నందు చైర్మన్లకు వైస్ చైర్మన్లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఆధ్వర్యంలో నియోజకవర్గ చైర్మన్ వైస్ చైర్మన్ లను సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ చేతుల మీదుగా అయిజ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు, కౌన్సిలర్లు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మున్సిపల్,మాజీ కౌన్సిలర్లకు నాయకులు కార్యకర్తలు వీరేష్,నరేష్,రామకృష్ణ, భాష, తదితరులు పాల్గొన్నారు

## ఎం ఐ ఎం పార్టీ బలోపేతం కొరకు కృషి చేస్తా : సాయిూద్ ఖాన్



**మద్నూర్ /జనవరి 31 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

బాన్సువాడ పట్టణ కేంద్రంలో పలువురు యువకులు ఎం ఐ ఎం పార్టీలో చేరడం జరిగిందని పట్టణ అధ్యక్షుడు సాయిూద్ ఖాన్ తెలిపారు. శుక్రవారం రోజున ఆయా కాలనీ కి చెందిన 25 మంది ఎం ఐ ఎం పార్టీ కండువా వేసుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షులు సయిూద్ ఖాన్, పార్టీ కార్యదర్శి అతీఫ్ అజీమ్ మాట్లాడుతూ ఎం ఐ ఎం పార్టీ పేద ప్రజలకు అండగా ఉండటం తో పాటు వారు రాజకీయంగా ఎదుగుదలకు సువర్ణ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బి. ఆర్. ఎస్. పార్టీలో కేవలం మైనారిటీ (ముస్లిం ) లను ఓటు హక్కుగా వాడుకోవడం తప్ప వారి సంక్షేమ అభివృద్ధి కు దూరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు వచ్చినంటే మైనారిటీలు అందరికి గుర్తు రావడం జరుగుతుంది. ఎన్నికల్లో ఆయా పార్టీ వారు ఓటు హక్కు లబ్ధిపోంది మైనారిటీలకు దూరం చేయడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్, బి. ఆర్. ఎస్. పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో, నామినేట్ పదవులలో స్థానం కల్పించకుండా వారి యొక్క హక్కులను, రాజకీయంగా ఎదగకుండా అణిచివేయడం జరుగుతుందని తెలిపారు. మైనారిటీలు కేవలం ఎన్నికల్లో ఓటు గా మల్చుకొని వారికి పూర్తి స్థాయిగా విస్మరించడం జరుగుతుందని తెలిపారు. ఆయా పార్టీలో మనకు విలువ లేనప్పుడు మనం వారికి ఓటు కూడా వేయరాదని తెలిపారు. బాన్సు వాడ పట్టణం తో పాటు నియోజక వర్గంలో ఎం. ఐ. ఎం పార్టీ బలోపేతం చేసి ఆకాశం లో పతంగి రేపా రేపా లాడేటట్లు అందరు కలిసి కట్టుగా పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బాన్సు వాడ పట్టణంలో ఎం ఐ ఎం పార్టీ బరిలో నిల్చొని కౌన్సర్లను గెలపొందటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణానికి చెందిన యువకులు, సీనియర్లు పార్టీలో చేరడం జరిగింది.

## ప్రమాదలకు నిలయంగా ప్రధాన కూడళ్ళు.!

**స్పీడ్ బ్రేకర్లు లేవు.. హెచ్చరిక బోర్డులు కరువు**

**వేగ నియంత్రికలు ఏర్పటు చేయాలని స్థానికుల విన్నపం**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -31(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ ప్రధాన రహదారులపై స్పీడుబ్రేకర్లను ఏర్పాటు చేయకపోవడంతో వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు.రెండు వరుసల రహదారి కావడం. మధ్యలో డివైడర్ నిర్మించి. మూడు రహదారులు కలిసే ప్రాంతం వద్ద సూచికలు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయకపోవడంతో వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు.మండలం లోని పాత బస్టాండు నుండి వెళ్లే మార్గంలో, ఒక చోట పోతుగల్ గ్రామానికి వెళ్లాడని రద్దీగా ఉంటే ప్రాంతాములో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద. నూతన బస్టాండ్ సమీపంలోని, తెర్లు మద్ది ఎక్స్ ర హదారుల వెంటc స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటు చేస్తే వాహనాల వేగాన్ని నియంత్రించి ప్రమాదాలను అరికట్టవచ్చునని స్థానికులు అంటున్నారు. ఇదే కాకుండా ఇష్టా రాజ్యాంగ వాహన దారులు పార్కింగ్ చేయడం కూడా సమస్య గా మారింది. సంబంధిత శాఖ అధికారులు ప్రమాద సూచికలు, వేగ నియంత్రికలు ఏర్పటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సు



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 31:**

మండలంలోని కోమల్ల ప్రాథమిక పాఠశాలలో వైద్య సిబ్బందితో కలిసి జాతీయ కుష్టి వ్యాధి నిర్మలన పై శుక్రవారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుష్టి వ్యాదిని నిర్మిద్దాం, వ్యాధిగ్రస్తులను అక్కున చేసుకుందామంటూ నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులు ఇంజమామ్ అలీ, పావన మాట్లాడుతూ కుష్టి అంటువ్యాధి అంటు వ్యాధి కాదని, వారిని తాకిన ముట్టుకున్న ఇతరులకు ఆ వ్యాధి సోకదని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎర్రని రాగి రంగు, గోధుమ రంగు లాంటి మొద్దు బారిన మచ్చలు ఉంటే వ్యాధి సోకే అవకాశం ఉంటుందని వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు సూచించారు. ప్రభుత్వము కుష్టివ్యాధి నిర్మల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందులను అందుబాటులో ఉంచారని దీనిపై ఆశ వర్కర్లు అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ సుందర్ రావు, వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మి, రజిత, ఆశా వర్కర్లు భాగ్యలక్ష్మి, హేమలత సంపూర్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## జనగామలో జరిగే సిపిఐ పార్టీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 31 :**

సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 4వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తరలి రావాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని గబ్బెట కోడూరు కంచనపల్లి గ్రామాలలో ప్రజలను కలిసి అయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు పసుల దానియేలు,చిట్యాల ఉప్పలయ్య, దైద దానియల్,జెనిగల అంజ య్య,వెంకన్న,యాదయ్య మల్ల య్య,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన సెస్ డైరెక్టర్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -31(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లె గ్రామానికి చెందిన రాగం మల్లేశం కుమారుని వివాహం శుక్రవారం జంగిరెడ్డిపల్లె లో జరగడం తో నూతన వధూవరులను ముస్తాబాద్ మండల .సెస్ డైరెక్టర్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ఆశీర్వదించారు. వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వీరి తో పాటు మాజీ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ .రాగం నాగరాజు , కొమ్మురెల్లి తదితరులు ఉన్నారు.గౌతమి నగర్ లో సింగరేణి రిటైర్డ్ కార్మికుని ఇంట్లో 15 లక్షల నగదు చోరీ జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎఫ్సీఐ సమీపంలోని గౌతమి నగర్ లో ఒక సింగరేణి రిటైర్డ్ కార్మికుల ఇంట్లో భారీ ఎత్తున చోరీ జరిగింది.తేదీ 26-01-2025 గౌతమీనగర్ లో నివాసముండే ఇనుగంటి రామ్ మోహన్ రావు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి తన భార్యని చికిత్సా నిమిత్తం హైదరాబాద్ తీసుకవెల్లి తిరిగి శుక్రవారం తేదీ 31-01-2025 వచ్చి చూసేసరికి తన ఇంటి తలుపులకు ఉన్న తాళం పగలగొట్టబడి ఉండడంతో అనుమానం వచ్చి లోపలికి వెల్లి చూడగా ఇంట్లో దాచుకున్న నగదు %=ం%.15,20,000/- ఎవరో గుర్తుతెలియని దొంగలు నగదు దొంగిలించుకొని వెల్లినారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్.ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మున్సిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ నియాజ్.

**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) జనవరి 31, అక్షరం న్యూస్.**



సుల్తానాబాద్ పట్టణ నూతన మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ నియాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో గత కొన్ని రోజులుగా కమిషనర్ స్థానం ఖాళీగా ఉండడంతో పెద్దపల్లి కమిషనర్ ఆకుల వెంకటేష్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ నియాజ్ కు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ గా నియమించడంతో మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ కు మేనేజర్ అలీముద్దీన్ తోపాటు కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి శు భాకాంక్షలు తెలిపారు.

## జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**సుల్తానాబాద్,( పెద్దపల్లి జిల్లా) జనవరి 31, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలంలోని కనుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సుద్దాల ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం రోజు జిల్లా విద్యాధికారి డి మాధవి ఆకస్మిక తనిఖీ చేశారు.అన్ని తరగతులకు షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేసి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు మార్నింగ్ వేకప్ కాల్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు, అనంతరం ఉపాధ్యాయుల అటెండెన్స్, విద్యార్థుల అటెండెన్స్ తో పాటు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ రెగ్యులర్ గా జరగాలని ఆదేశించినారు. స్టడీ అవర్ కు సాయంత్రం వేళలో విద్యార్థులకు స్నాక్స్ కొరకు బడ్జెట్ రిలీజ్ అయిందని విద్యార్థులకు ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి అందజేయాలని సూచించారు.ఏప్రిల్ లో జరిగే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి ఏ.రాజయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 31, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో శుక్రవారం ఉదయం కన్యకా పరమేశ్వరి వాసవి మాత అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా పూజారి పారువెల్ల సంతోష్ శర్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు, ఆర్యవైశ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించారు, దేవాలయం చైర్మన్ చకిలం మారుతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొల్లూరి జనార్ధన్- వసంత , సిద్ధంశెట్టి ఆంజనేయులు-హేమలత దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ , వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయంత్రం జరిగిన అమ్మవారి పల్లకి సేవ అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి మాత ఆలయం చైర్మన్ చకిలం మారుతి, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రాంమూర్తి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ ,కోశాధికారి కొమురవెల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి,మండల గౌరవ అధ్యక్షులు కాసం రామన్న, జిల్లా ఇంచార్జ్ ఆఫీసర్ అల్లంకి లింగమూర్తి , క్యాబినెట్ జాయింట్ సెక్రటరి యాంసాని రమాదేవి, సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి , జిల్లా చైర్పర్సన్ చైర్పర్సన్ జైశెటి సుమ, జోన్3 చైర్పర్సన్ కాసం సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామిడి రవీందర్, కోశాధికారి అనగం వంశీ , వాసవి వనితా క్లబ్బు అధ్యక్షురాలు పల్లా సౌమ్య, ప్రధాన కార్యదర్శి పల్లా అలేఖ్య , కోశాధికారి నాగమల్ల సంధ్య , శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, పల్లకిషన్, పుల్లూరి రమేష్ , నార్ల శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

### ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జనవరి 31:**

ఉపాధ్యాయులు భావి భారత పౌరులను తీర్చిదిద్దే సమాజ నిర్మాతలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయ డిగా పని చేసిన పి. ఇన్నారెడ్డి పదవీ విరమణ సందర్భంగా పాఠశాల ఆవరణలో శుక్రవారం జరిగిన ఆత్మీయ అభినందన సన్మానోత్సవ కార్యక్రమానికి ఎంఇవో రఘునందన్ రెడ్డి అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని. విధి నిర్వహణలో భాగంగా ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేసిన సేవలు చిర స్థాయిగా నిలిచిపోయి సమాజంలో తగిన గుర్తింపు తీసుకవస్తాయని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఇన్నారెడ్డి-అంథోని మేరీ దంపతులను పలువురు శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్, సిహెచ్.ఉపేందర్, రంజిత్ కుమార్, చంద్రశేఖర్ రావు, నడూరి వెంకటేష్, ఎండి.షరీఫా, ఆకుల శ్రీనివాస రావు, కమలాకర్, జంపయ్య, యాదవ రెడ్డి, సీఆర్పి కనకయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి. రేణుక పాల్గొన్నారు.

# ప్రభుత్వ హస్పటల్‌లో మౌలిక సదుపాలు కల్పించాలని డీఎంహెచ్ఓకి వినతి

**ప్రైవేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా**

**పెద్దపల్లి టౌన్ జనవరి 31 అక్షరం న్యూస్**



ప్రభుత్వ ఆస్పటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్ని రకాల వ్యాధులకు వైద్యం వెంటనే అందించాలని మరియు ప్రైవేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి కలెక్టర్ కి మరియు డిఎంహెచ్ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల లక్ష్మి ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కార్యదర్శి బండి అశోక్లు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రభుత్వా ఆస్పత్రి పట్ల పరిస్థితులు మాత్రం మారడం లేదన్నారు జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పటల్ లో మౌలిక సదుపాయాలు లేవని అన్ని రకాల వ్యాధులకు డాక్టర్లు నియమించడం లేదని వారు అన్నారు దీనికి తోడు ప్రైవేట్ హాస్పిటల్ లో పేద ప్రజలు వెళ్లడం వలన అనవసరమైన టెస్టుల పేరుతోటి స్కానింగ్ ల పేరు తోటి ఇబ్బంది పెడుతూ ఇష్టంగా మందులు రాస్తూ ఫీజుల దోపిడీకి గురి చేస్తున్నారన్నారు జిల్లాలో వైద్య సౌకర్యాల పైన కలెక్టర్ జిల్లా వైద్య అధికారి ప్రతి హాస్పటలు పరిశీలించాలని రోగులతో మాట్లాడాలని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు ప్రభుత్వాసుపత్రిలో డెలివరీ కి వెళ్ళిన మహిళలకు సరైన టైంలో వైద్యం అందించడం లేదు టెస్టులు చేస్తే రేపు రిపోర్ట్ ఇస్తామంటున్నారని రోగులకు సరిపడా బెడ్లు ఉండడం లేదని ఒకరి బెడ్ పైన ఒకరిని షిఫ్ట్ చేస్తున్నారని సరిపడా గదులు ఉండాలని స్కానింగ్ ఇతర పరికరాలన్నీ కూడా అందుబాటులో ఉండి వెంట వెంటనే రిపోర్ట్స్ ఇవ్వాలని మేము కోరుతున్నాము అన్నారు ప్రైవేట్ హాస్పిటల్ లో వాళ్లు తీసుకున్న అనుమతులు మేరకు బెడ్లు ఉండకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారన్నారు పేషెంట్లు కూర్చోవడానికి కూడా జాగా లేని బిల్డింగ్లలో వైద్య సౌకర్యం అందిస్తున్నారని ఫీజులు దోసుకుంటున్నారని దీన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం పైన అధికారుల పైన ఉందని వారన్నారు గోదావరిఖని పెద్దపల్లి ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్పటల్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలి మండల కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని గ్రామాలలో పట్టణాలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్ని రకాల టెస్టులు చేసి వాళ్లకు మందులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని అన్నారు లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు రాయమల్లు ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు భోగిని స్వరూప కలువల రజిత సల్లూరి సునీత గోవింద తిరుపతి ధర్మాజీ నర్సయ్య పారునంది నాని భక్తుల రాజయ్యలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేపై నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**పేర్లు ధ్వంసం చేసిన వారిపై పోలీస్ కేసులు పెట్టాలి**

**పెద్దమ్మగుడి సంఘటనకు నాకు ఎం సంబంధం లేదు**

**పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్**

**పెద్దపల్లి టౌన్ జనవరి 31 అక్షరం న్యూస్**



పెద్దమ్మగుడి పేర్లు ధ్వంసంపై నాకు ఎలాంటి సంబంధం లేదని నాపై ఎమ్మెల్యే విజయరమణరావుపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని పేర్లు ధ్వంసం చేసిన వారిపై పోలీస్ కేసు పెట్టాలనే ఆలోచన లేకుండా, అది ప్రక్కన పెట్టి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ఆగ్రహం వ్యక్తం చేశారు పెద్దపల్లి పట్టణంలోని ముదిరాజుల కులస్థుల దైవం పెద్దమ్మతల్లి దేవాలయంలో కొందరు వ్యక్తులు గుడిలోకి చొరబడి బుధవారం సాయంత్రం పేర్లు ధ్వంసం చేయడంపై, కొలిపాక శ్రీనివాస్ అతని అనుచరులు తప్పుడు ఆరోపలు చేశారని శుక్రవారం రోజున ఆర్యవైశ్య భవన్లో భూతగడ్డ సంపత్ ప్రెస్ మీట్ నిర్వహించారు తనపై వచ్చిన ఆరోపణలపై ఘాటుగా మాట్లాడుతూ పెద్దమ్మ గుడిలో ఉన్న పేర్లను ధ్వంసం చేస్తే అందులో నా ప్రామేయం ఉందనడంలో వాస్తవం లేదని నన్ను రాజకీయంగా దెబ్బ తీయాలి అని తప్పుడు ఆరోపణలు చేస్తూ పన్నాగాలు చేస్తున్నారని ఎవరు ఎన్ని చేసినా ప్రజలు అందరూ గమనిస్తున్నారని అన్నారు గుడి కట్టించిన వారి పేర్లు ధ్వంసం చేసిన వ్యక్తులు నా అనుచరులు కాదని మా కుటుంబ సభ్యులు కాదని కేవలం కుల సభ్యులు మాత్రమే అన్నారు అలాంటిది కావాలని నాపై కక్ష కట్టి నన్ను బదునం చేయాలని చూస్తున్నారని అన్నారు కమాన్ దగ్గర డబ్బులు ఇచ్చి వేరే ఉరి మహిళలను ఇతరులను తీసుకువచ్చి ధర్నా చేస్తే విలేఖరి అడిగిన ప్రశ్నలకు వారికి ఏ గుడి అనే ప్రశ్నలకు వారి దగ్గర సమాధానాలు లేవని తెలియడం లేదని అన్నారు మీడియా ముందు రియల్ స్టేట్ చేసి భూములను కబ్జా చేస్తున్నట్లు నాకు అండగా ఎమ్మెల్యే ఉన్నట్లు ఆరోపణలు చేయడం నేను తీవ్రంగా ఖండిస్తూనని నేను కాని ఎమ్మెల్యే విజయరమణారావు భూమి కబ్జా చేసినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుండి తప్పుకుంటా అని సవాల్ చేశారు ఎలాంటి పొరపాట్లు చేయలేదని మా తాత గారి ఆస్తిని అమ్ముకొని స్వతహాగా బతుకుతున్నాను అన్నారు, కొలిపాక శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు భూములు కొని వారికి డబ్బులు ఇవ్వకుండా వారిని వేధిస్తున్నారని చాలామందికి డబ్బులు ఇచ్చేది ఉన్నదని వీరిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, అనంతరం మత్స్యశాఖ ఉపాధ్యక్షులు భూతగడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ కొలిపాక నర్సయ్యను మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గా ఎన్నుకుంటే గుడి నిర్మాణంకి అయ్యే ఖర్చు అంత భరించుకుంటానని తెలపడంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నామని తెలిపారు. కాని గుడి నిర్మాణం చేపట్టి అందులో వారి పేర్లను కొలిపాక నర్సయ్య శంకరమ్మ వేసుకున్నారని వాటి గురించి ముదిరాజ్ సంఘంలో ఎవరికి సమాచారం ఇవ్వలేదని దానిపై కుల సభ్యులు అందరూ అభ్యంతరం తెలపగా వాటిని తొలగిస్తామన్నారని చెప్పారు కాని గడిచిన కాలంలో తొలగించకుండా ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ హింసిస్తున్నారని తన అన్న కొడుకును కారుతో గుద్ది చంపడానికి ప్రయత్నించారని ఆరోపించారు ఆ కేసు ఇంకా పోలీస్ స్టేషన్లో ఉందని అన్నారు తెలుగువాడలోని గడ్డి వినాయక మండపం తొలగించి అప్పుడు గొడవ సృష్టించారని. ఇప్పుడు తెనుగువాడలో రౌడీ వాతావరణం నెలకొందని దీనిపై అధికారులు స్పందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఉపాధ్యక్షులు భూతగడ్డ శ్రీనివాస్ ముత్యాల సాగర్ కొలిపాక లక్ష్మీనారాయణ భూతగడ్డ గణేష్ ముత్యాల భీమరాజ్ రేగుల రాయమల్లు కొలిపాక మల్లేష్ నూనె సతీష్ నక్క సతీష్ నక్క సంతోష్ మామిడి కొమురయ్య ముత్యాల శ్రీకాంత్ చీకట్లో సంతోష్ భూతగడ్డ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి**

**యువతకి స్వయం ఉపాధి అందేలా రుణాలను సత్వరం మంజూరు చేయాలి**

**బ్యాంకర్లతో డీసీసీ డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -31 అక్షరం న్యూస్**



బ్యాంకింగ్ సేవలు జిల్లాలోని ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ ,డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ,లి బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలని, జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 102% ఉందని, జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 1037 కోట్ల పంపిణీ చేశామని, పెండింగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు. రైతు రుణ మాఫీ సంబంధించి 54 ఖాతాలలో సొమ్ము జమ జరిగినా రైతులకు అందించడంలో ఆలస్యం వల్ల రుణమాఫీ కాలేదని, ఆ నిధులు రిటర్న్ వెళ్ళాయని అన్నారు. దీని పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి ఆ నిధులు మళ్ళీ వచ్చేలా చేయాలని అన్నారు. ఆధార్ తప్పులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని ఖాతాల సమస్యలు పరిష్కరించి సదరు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని అన్నారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యంలో 79% చేరుకున్నాం అని, ఇదే దిశగా మిగిలిన లక్ష్యం సైతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1164 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 650 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచీ నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని, అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి 27 నాటికి 4 వేల 559 స్వశక్తి సంఘాలకు 386 కోట్ల 99 లక్షలు, మెప్మా కింద 411 సంఘాలకు 49 కోట్ల 34 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. స్వశక్తి సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల రుణాలలో ఎన్.పి.ఏ ప్రస్తుతం 1.34 శాతం ఉందని దీనిని మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద డిసెంబర్ చివరి నాటికి 20 యూనిట్లకు 3 కోట్ల 62 లక్షల, ముద్రా రుణాల కింద 20 వేల 417 మంది లబ్ధిదారులకు 156 కోట్ల 94 లక్షల రుణాలు అందించామని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మూడు కోట్ల 32 లక్షల విలువగల 64 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ ను వినియోగిస్తూ ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న 28 డి.పి.ఆర్ లను పరిశీలించి అర్హులైన యూనిట్ల గ్రౌండింగ్ చేయాలని, బ్యాంకు మేనేజర్ వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి స్వానిధి క్రింద జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని, రెండవ సారి తీసుకున్న రుణాలు చెల్లించిన ప్రతి వ్యాపారికి మూడవ సారి 50 వేల వరకు రుణం మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో 45 మరి అర్హులకు 91 లక్షల రుణం పంపిణీ చేశామని, మత్స్య శాఖ ద్వారా 81 మందికి 2 కోట్ల 54 లక్షల రుణ పంపిణీ జరిగిందని అన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ ఇన్ ఫ్రా, ఎఫ్.పి.ఓ , పశుసంవర్ధక వసతుల కల్పన క్రింద కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అమలు చేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 2025-26 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సీస్పేస్'.. తొలి ప్రభుత్వ రంగ ఓటీటీ ప్లాట్‌ఫామ్



తిరువనంతపురం: భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఓటీటీమార్కెట్ క్రమంగా విస్తరిస్తోంది. ఇప్పటిదాకా ప్రైవేటు సంస్థలు మాత్రమే ఈ సర్వీస్‌లను అందిస్తున్నాయి.ఇకపై ప్రభుత్వ రంగ సంస్థలు ఓటీటీ సర్వీసులను అందించనున్నాయి. తాజాగా కేరళ 'సీస్పేస్' పేరుతో ఓటీటీ సర్వీస్‌లను అందించేందుకు సిద్ధమైంది. మార్చి 7న సీఎం పినరయి విజయన్ ప్రారంభించనున్నారు. దేశంలో తొలి ప్రభుత్వ రంగ ఓటీటీ వేదిక ఇదేనని కేరళ సాంస్కృతిక శాఖ మంత్రి సాజి చెరియన్ తెలిపారు."ప్రస్తుతం ఓటీటీల్లో ప్రసారమవుతున్న కంటెంట్ ఎంపికలో అసమానతలు ఉన్నాయి. వాటి ప్రసారాల్లో సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటికి ప్రతిస్పందనగా సీస్పేస్‌ను ప్రారంభిస్తున్నాం" అని కేరళ రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ షాజీ ఎన్ కరున్ తెలిపారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఇందులో ప్రసారమయ్యే కంటెంట్‌ను ఎంపిక చేసేందుకు 60 మంది సభ్యులతో కూడిన ప్యానెల్ నియమించారు. సీస్పేస్ కోసం ఇప్పటి వరకు 42 చిత్రాలను ఎంపిక చేశారు.'పే ఫర్ వ్యూ' ఆధారంగా నిర్మాతలకు చెల్లింపులు చేస్తారు. రూ.75 ధరకు యూజర్లు సినిమా చూడొచ్చు. తక్కువ నిడివి ఉన్న కంటెంట్‌ను సగం ధరకే వీక్షించే అవకాశం కల్పిస్తున్నారు. నూతన దర్శకులు తమ చిత్రాల కోసం సీస్పేస్ ద్వారా క్రౌడ్ ఫండింగ్ చేసుకోవచ్చు.చాలా మంది నిర్మాతలు తమ చిత్రాలను నేరుగా ఓటీటీల్లో విడుదల చేయడం వల్ల లాభాలు తగ్గుతున్నాయని పలువురు ఎగ్జిబిటర్లు, పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా థియేటర్లలో విడుదలైన సినిమాలను మాత్రమే సీస్పేస్‌లో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.వాటితోపాటు ప్యానెల్ అనుమతి పొందిన షార్ట్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీలు, ప్రయోగాత్మక చిత్రాలను స్ట్రీమింగ్ చేస్తారు. ఈ ఓటీటీ ద్వారా వచ్చిన లాభాల్లో కొంత మొత్తాన్ని చిత్ర పరిశ్రమలో ఉపాధిలేని నిపుణుల సంక్షేమం కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.

# ఎలక్ట్రిక్ వాహనాలతోనూ కాలుష్యం..



దిల్లీ: పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ సహా ప్రపంచ దేశాలు ఎకో ఫ్రెండ్లీ విధానాలను అనుసరిస్తున్నాయి. ముఖ్యంగా వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల (%జుఎ%)ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్నాయి.ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ఈవీలు అందుబాటులోకి వచ్చాయి. భారత్‌లో కూడా ప్రముఖ కార్ల తయారీ సంస్థలు ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలను విక్రయిస్తున్నాయి. అయితే, పెట్రోల్, డీజిల్ కార్ల కంటే ఈవీలు కాస్త అధిక కర్బన ఉద్గారాలను విడుదల చేస్తున్నాయట. 'ఎమిషన్ అనలటిక్స్' అనే సంస్థ రెండు రకాల కార్లలోని బ్రేకింగ్, టైర్ల నుంచి విడుదలయ్యే రేణువులపై జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది.సాధారణ కార్ల ఇంజిన్ కంటే ఈవీల్లోని బ్యాటరీలు ఎక్కువ బరువుగా ఉంటాయి. దీంతో బ్రేక్ వేసినప్పుడు టైర్లపై అధిక ఒత్తిడి ఏర్పడి హానికారక రసాయనాలను గాలిలోకి విడుదల చేస్తున్నాయని తెలిపింది. ఇది పెట్రోల్, డీజిల్ కార్లలో విడుదలయ్యే వాటి కంటే అధికమని వెల్లడించింది. సింథటిక్ రబ్బర్, ముడి చమురుతో టైర్లను తయారు చేస్తుండటం ఇందుకు ప్రధాన కారణమని నివేదికలో పేర్కొంది. పర్యావరణ హితం కోసం చాలా దేశాల్లో ఈవీలకు ప్రత్యేక ప్రోత్సహకాలు అందిస్తున్నారు. క్రమంగా వీటి వినియోగం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తయారీదారులు ఈవీల బ్రేకింగ్ వ్యవస్థ, టైర్ల నుంచి విడుదలయ్యే కర్బన ఉద్గారాలను తగ్గించడంపై దృష్టి సారించాలని 'ఎమిషన్ అనలటిక్స్' సంస్థ సూచించింది. గతంలో ఐఐటీ కాన్పూర్ నిర్వహించిన అధ్యయనం ఇదే విషయాన్ని వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ వాహనాల కంటే ఈవీల తయారీ, ఛార్జింగ్ కోసం ఉత్పత్తి చేసే విద్యుత్ వల్ల ఎక్కువ ఉద్గారాలు విడుదలవుతున్నాయని నివేదికలో పేర్కొంది.

# ఆల్‌టైమ్ గరిష్ఠాలకు సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత అమాంతం పుంజుకున్నాయి. ముఖ్యంగా ప్రైవేటు బ్యాంకు షేర్లు కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. దీంతో సెన్సెక్స్ 74 వేలు, నిఫ్టీ 22,400 పాయింట్ల ఎగువన ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 73,587 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు నష్టాల్లోనే కొనసాగింది. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో బలంగా పుంజుకుంది. ఇంట్రాడేలో 74,151.27 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. చివరికి 408.86 పాయింట్ల లాభంతో 74,085.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 117.75 పాయింట్ల లాభంతో 22,474 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 22,497.20 వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. డాలరుతో రూపాయి మారకం విలువ 7 పైసలు బలపడి 82.83గా ఉంది.సెన్సెక్స్‌లో కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, మారుతీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లో మిశ్రమంగా ముగియగా.. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ 82.70 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం 2134 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రి పడుకొనే ముందు 1 గ్లాస్ గోరువెచ్చని నీరు



ప్రతి రోజు 4 లీటర్ల నీటిని తాగితే ఎటువంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటామని నిపుణులు చెప్పుతున్నారు.కొంతమంది రాత్రి పడుకొనే ముందు మంచి నీటిని తాగుతూ ఉంటారు. అయితే గోరువెచ్చని నీటిని తాగితే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయి.ఉదయం గోరువెచ్చని నీటిని తాగితే ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలుసు.అయితే, రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం. జీర్ణ వ్యవస్థ చురుకుగా పనిచేసి తీసుకున్న ఆహారం త్వరగా జీర్ణం అవుతుంది.దాంతో గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం మరియు మార్నింగ్ సిక్నెస్ వంటి సమస్యలు ఉండవు. అలాగే శరీరంలో అదనంగా పేరుకుపోయిన కొవ్వు కరిగిపోతుంది. అధిక బరువు ఉన్నవారు రాత్రి పడుకొనే ముందు ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగితే చాలా మంచి ప్రయోజనం కనపడుతుంది.మైండ్ రిలాక్స్ అవుతుంది.ఒత్తిడి, తలనొప్పి, డిప్రెషన్ వంటి సమస్యలు ఏమి ఉండవు. ఈ మధ్య కాలంలో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉన్నారు. ఈ సమస్య ఉన్నవారు ప్రతి రోజు గోరువెచ్చని నీటిని రాత్రి పడుకొనే ముందు తాగితే మంచి నిద్ర పడుతుంది. ఉదయం లేవగానే రిఫ్రెష్ గా ఉంటారు. రాత్రిపూట వేడి నీటిని తాగడం వల్ల అంతర్గత శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది.దీని కారణంగా చెమట వచ్చి శరీర రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ప్రతి రోజు ఇలా చేయడం ద్వారా శరీరం నుండి టాక్సిన్స్ తొలగిపోతాయి. చర్మ సమస్యలు ఏమి లేకుండా చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. కాబట్టి రాత్రి పడుకొనే ముందు ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగి ఇప్పుడు చెప్పిన ప్రయోజనాలను పొందండి.

గమనిక:ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

## ఇది మీకు తెలుసా..? జామ ఆకులతో టీ చేసుకుని తాగితే.. మధుమేహం పరారవుతుందట..!



మధుమేహం భారతదేశంలో చాప కింద నీరులా పెరుగుతున్న ఆరోగ్య సమస్య. వృద్ధుల్లోనే కాదు యువత, చిన్నారుల్లో కూడా మధుమేహం పెరుగుతోంది. దీనికి వైద్య చికిత్స ముఖ్యం.అయితే, డయాబెటిస్‌ను ఇంటి నివారణల సహాయంతో కూడా నియంత్రించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే ఇంటి నివారణలో అనేకం ఉన్నాయి. అందులో ఒకటి జామ ఆకులు కూడా ఉపయోగపడుతున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జామ ఆకులను తీసుకోవడం మధుమేహాన్ని నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుందని సూచిస్తున్నారు. జామపండులో ఫైబర్, విటమిన్ సి, యాంటీ హైపర్గ్లైసీమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.జామ ఆకుల్లో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. మధుమేహాన్ని పూర్తిగా నయం చేయడం కష్టం. అయితే, మందులు, సరైన ఆహారంతో దీనిని నియంత్రించవచ్చు. జామ టీ తాగడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుంది. ఇందుకోసం 8-10 జామ ఆకులను తీసుకుని కప్పు నీటిలో వేసి మరిగించాలి. ఈ నీటిని సగానికి తగ్గించే వరకు మరిగించి వడగట్టి వాడండి. జామ ఆకులోనూ యాంటీ ఆక్సిడెంట్, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. జామ టీ తాగడం వల్ల రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గించవచ్చు. మధుమేహం అనేది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించలేని లేదా చాలా ఎక్కువగా ఉండే పరిస్థితి.ఇది వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. మధుమేహం శరీరంలోని ఇతర అవయవాల పనితీరుపై ప్రభావం చూపుతుంది. మధుమేహం ఉన్నవారు తక్కువ పిండిపదార్థాలు, గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహారాన్ని తినాలి. పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహం అనేది జీవనశైలి వ్యాధి. కాబట్టి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చాలా ముఖ్యం. అల్పాహారం కోసం ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించవచ్చు.క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. ఫైబర్ తక్కువగా, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరుగుతుంది.

## గద్దర్ కు కొవ్వొత్తులతో నివాళి



ఓదెల/ పెద్దపల్లి జనవరి 31(అక్షరం న్యూస్)

ఓదెల మండలం పోత్కపల్లిలో తెలంగాణ ఉద్యమకారుడు ,విప్లవ కవి, ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి 77 వ జయంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఘనంగా కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్

ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి గద్దర్ కి పద్మశ్రీ అవార్డు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమం కోసం గద్దర్ విశేష కృషి చేశారని చెప్పారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఆయన పాటలతో తెలంగాణ ఉద్యమాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా గద్దర్ లో జోష్ తగ్గలేదన్నారు ఎప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పరితపించేవారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంతాల సమ్మిరెడ్డి , ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి , వేయిగండ్ల తిరుపతి , చర్లపల్లి సురేష్ , మేకల శ్రీనివాస్ , మాచర్ల రవీందర్ గౌడ్ , పలకల నరసింహారెడ్డి , పలకల రత్నాకర్ రెడ్డి , ఉడుత రాజయ్య , రాగిడి విలాస్ రెడ్డి , వంగల రాజిరెడ్డి , వేయిగండ్ల మహేష్ , సమ్మయ్య , పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చొప్పదండి /కరీంనగర్,జనవరి 31 (అక్షరం న్యూస్ )



జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన పసుపునుటి భారతి(60) అనే మహిళ తన భర్త దుబ్బయ్య ను నగునూరులోని హాస్పిటల్లో చూపించడానికి కొడుకు చంద్రశేఖర్ నడిపే బైక్ పై వెనకాల కూర్చొని వెళ్తున్న క్రమం లో చొప్పదండి లోని నవోదయ విద్యాలయం దగ్గర చంద్రశేఖర్ నడిపే బైకు కి మేక పిల్ల అడ్డంగా రాగా చంద్రశేఖర్ ఆకస్మాత్తుగా బ్రేకులు వేయటంతో భారతి రోడ్డు మీద పడిపోయింది దింతో భారతి తల ముందు భాగంలో బలమైన దెబ్బ తగిలింది దింతో స్థానికులు చికిత్స నిమిత్తము 108 లో ప్రభుత్వ అసుపత్రికి తరిలించగా అప్పటికే ఆమే మరనించినట్లు డాక్టర్లు తేలిపారు.ఇట్టి విషయం పై భారతి రెండవ కుమారుడు పసుపునూటి రాజశేఖర్ పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష ఒక ప్రకటనలో తేలిపారు.

## తప్పిపోయిన బాలుడు: గంటల వ్యవధిలో తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి31/అక్షరంన్యూస్: తప్పిపోయిన బాలుడిని గంటల వ్యవధిలో ఎల్లారెడ్డి పోలీసులు త ల్లిదండ్రులకు అప్పగించారు వివరాల ప్రకా రం శు క్రవారం సాయంత్రం హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద రెండు సంవత్సరాల బాలుడు తప్పిపోయి ఒంటరిగా ఏడుస్తూ ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అంద జేశారు సమాచారం అందుకున్న పోలీసు లు వెంటనే వెళ్లి బాలుడిని స్టేషన్ కు తీసు కెళ్లారు పట్టణ ఎస్సై మహేష్ తప్పిపోయిన బాలుడి ఫోటోను వివిధ లోకల్ వాట్సాప్ గ్రూప్ లలో షేర్ చేయవలసిందిగా సూచిం చారు వాట్సాప్ గ్రూప్ ల ద్వారా సమాచా రం అందుకున్న తల్లిదండ్రులు స్టేషన్ కు వె ళ్ళగా పోలీసులు బాలుడినితల్లిదండ్రులకు అప్పగించారు ఈ సందర్భంగా తల్లిదండ్రు లు ఎస్సైకి పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## రతన్ టాటా స్ఫూర్తితో నడుస్తున్న క్రికెట్ టోర్నమెంట్

**బెస్ట్ కెప్టెన్ నవీన్ రెడ్డి కు అంజి స్నేహ టిఫిన్ సెంటర్ వారు సైకిల్ బహుమతి**




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి31/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ మున్సిపాలిటీలో శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి జాతర సందర్భంగా బీబీఎల్ %బాజూరూాచీ% -2 ఫైనల్ విజయవంతంగా జరుగుతున్నది. క్రికెట్ టోర్నమెంట్లో విజేతలైన ఇరుజట్లు పోరా పొట్టి తో పోరాడి మొదటి స్థానంలో నిలబడిన. మొదటి బహుమతి యంయం డీజే టీం రెండో బహుమతి ఎస్ఎన్ఆర్ టీం,మొదటి బహుమతి ప్రైజు 77777,రెండో బహుమతి ప్రైస్ 55,555/- బెస్ట్ కెప్టెన్ నవీన్ రెడ్డి వారికి అంజి స్నేహ టిఫిన్ సెంటర్ వారు సైకిల్ బహుమతి ఇవ్వడం జరిగింది.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- ఏఐటీయుసి జిల్లాఅధ్యక్షుడు:పి బాలరాజ్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 31/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రి లో పనిచేస్తున్న సెక్యూరిటీ శానిటేషన్ పే షంట్ కేర్ కార్మికులకు 4 నెలలబకాయి వే తనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూకామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ అను బంధ సంస్థ ఎంప్లాయిస్ వర్కర్స్ యూని యన్ జిల్లా అధ్యక్షులు బాలరాజ్, దశరత్ ల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుప త్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్ కు శుక్రవారం వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శానిటేష న్ కార్మికులకు గణేష్ ఏజెన్సీ సుమారు నా లుగు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వ డం లేదని ఆరోపించారు ప్రభుత్వాసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సె క్యూరిటీగార్డ్ లువేతనాలులేకఅనేక ఇబ్బం దులకు గురవుతున్నారని కిరాయి ఇండ్లలో ఉన్నటువంటి కార్మికులు అద్దె చెల్లించలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక నిత్యవసర సరుకులు కొనలేక ఇల్లుగడవలేని పరిస్థితు లలో ఉన్నారని తెలిపారు ఇప్పటికైనా ప్ర భుత్వం వెంటనే ఆసుపత్రి కార్మికులకు వే తనాలు అందజేయాలని అదేవిధంగా పెరి గిన ధరలకుఅనుగుణంగావేతనాలుఇవ్వా లనిపిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్నిపకడ్బందీ గా అమలు చేయాలని డిమాండ్ చేశారు

## పేద ప్రజలు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :

సీఎం రిలీఫ్ ఫండ్లను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. గండిపేట్ మండలానికి చెందిన లబ్ధిదారుడు యాదగిరి కుటుంబ సభ్యులకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఖరీదైన వైద్యం అందించేందుకు సహకారం అందిస్తున్నారని అన్నారు. స్థానికంగా పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా తన వంతు చొరవ చూపుతున్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మహేందర్ గౌడ్, సాగర్ గౌడ్, కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కళావతి బాయి



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/ 31 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, , జిల్లా మలేరియా అధికారి డా. వెంకట్ రమణ , ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం ఆఫీసర్ దుర్గా , వైరా పిహెచ్సి ని సందర్శించారు. ఈ సందర్భంగా ఈ నెల 30 నుండి %టవవఎ% 13 వరకు జరుగు %ూవజూతీశీం‌ఎ% సర్వే గూర్చి చర్చించటం జరిగినది ,కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేటట్లు చూడాలని సూచించారు, అదే విధంగా స్టాఫ్ తో మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుతున్న సేవలు గూర్చి చర్చించారు,జిల్లా మలేరియా అధికారి మలేరియా డెంగ్యూ, ఫైలేరియా కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమము లో పిహెచ్సి వైద్యాధి కారి డాక్టర్ . టి.ఉదయలక్ష్మి , సూపర్వైజర్, ఏఎన్ ఎం ఎస్ పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి మాత ఆలయంలో ఈనెల రెండవ తేదీన వసంత పంచమి వేడుకలు



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :

వసంత పంచమి వేడుకలను నెక్నాంపూర్ శ్రీ వెంకటేశ్వర కాలనీలోని శ్రీ గాయత్రీ మాత ఆలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఉపేందర్ నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2వ తేదీన వసంత పంచమి వేడుకలను ఆలయం లో ఘనంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మేరకు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లను ఆలయంలో చేపట్టనున్నట్లు వివరించారు. ఫిబ్రవరి రెండవ తేదీన సాయంత్రం 5 గంటలకు సరస్వతి మాత పూజ ఉండనుందని, ఆసక్తి కలిగిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ మేరకు శ్రీ భాష్యం పాఠశాల విద్యార్థులచే భక్తి గీతాలను ప్రదర్శించనున్నట్లు వివరించారు.

## రామగుండం నియోజకవర్గం అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి పలు విషయాల గురించి చర్చించ మక్కన్ సింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలసి రామగుండం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయగలరని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సగ్ కోరారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రామగుండం లో అమలు చేస్తున్న విధానం గురించి మరియు పెండింగ్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రామగుండం అభివృద్ధి కోసం సానుకూలంగా స్పందించరని ఎమ్మెల్యే తెలిపారు, రామగుండం అభివృద్ధి కోసం అండగా ఉంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇలా రామగుండం అభివృద్ధి కోసం భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## రిజర్వాయర్లను ప్రజల కోసం అందుబాటులోకి తీసుకురావాలి సీతారాం దూళిపాళ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు రిజర్వాయర్లను ప్రజల కోసం అందుబాటులోకి తీసుకురావాలని మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ మేరకు ఆయన స్థానికంగా గల రిజర్వాయర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి రోడ్ నెంబర్ 4 లో గల మున్సిపల్ స్పోర్ట్స్ పార్కులో జలమండలి 2.5 ఎం ఎల్ డి, కృష్ణారెడ్డి కాలనీలోని రిజర్వాయర్లు పూర్తయిన వాడుకలోకి రాకపోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో స్థానికంగా అనేక మంచినీటి సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. దీంతోపాటు నెమలి నగర్ లో రిజర్వాయర్ కట్టడానికి స్థల సేకరణ చేపట్టినా ఇప్పటికీ పనులు మాత్రం చేపట్టడం లేదని అన్నారు. ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఆయన కోరారు. లేదంటే పార్టీ తరఫున ప్రజల మద్దతుతో ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపేందర్ నాథ్ రెడ్డి, ధర్మపురి సుమనళిని, ఆరిఫ్, శ్రీకాంత్, ఆరిఫ్, విఠల్, బాబు, విజయలక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్

- స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి...
- ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి..
- కార్పొరేట్ ప్రైవేట్ హాస్పటల్ ఫీజుల దోపిడీని అరికట్టాలి..
- పి వై ఎల్ పి ఓ డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయం ముందు ధర్నా వినతిపత్రం..






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 31 (అక్షరంన్యూస్)
ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది. అందులో భాగంగా శుక్రవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వందలాది మందితో ఖమ్మం డిఎంహెచ్వో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం డిఎంహెచ్ఓ కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ లు మాట్లాడుతూ...

ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు మండిపడ్డారు,డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియా పై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని ,ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు

అలానే ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ హాస్పిటల్స్ లో ఖాళీగా ఉన్న డాక్టర్స్ నర్సులు ల్యాబ్ టెక్నీషియన్ ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని అన్ని రకాల మందులు సదుపాయం అన్ని రకాల టెస్టులు స్కానింగ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే సౌకర్యం కల్పించాలని. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి జిల్లా ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి. వారు డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భరత్ పి ఓ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు లక్ష్మణ్ అరుణ్ సరోజిని నరసమ్మ ప్రమీల చైతన్య స్వాతి అనిత అలివేలు రమేష్ వెంకటేష్ రామారావు కనకరాజు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకునాణ్యమైన భోజనం అందించండి

**ఆర్ డి ఓ: మన్నే ప్రభాకర్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 31/అక్షరంన్యూస్: విద్యార్థులకు పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించా లని ఆర్ డి ఓ మన్నే ప్రభాకర్ సూచించా రు శుక్రవారం ఆయనఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని డి ప్యూటీ తాసిల్దార్ చరణ్ సింగ్ తోకలిసి పరి శీలించారు విద్యార్థులతో కలిసి భోజనం చే శారు రెండు రోజుల క్రితమే మధ్యాహ్న భో జనం వికటించి విద్యార్థులు తీవ్ర అస్వస్థ తకు గురై ఆసుపత్రిలో చేరిన సందర్భంగా అలాంటి ఘటనలు మళ్లీ పునరావృత్తం కా కుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు వి ద్యార్థులకు నాణ్యతలేని పురుగులు వస్తు న్న అన్నం వడ్డించడంతో వారి ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రి పాలవుతున్నారని ఆ వేదన వ్యక్తం చేశారు ఇకపైనాణ్యతలేని భో జనం పెడుతున్నారని తెలిస్తేచర్యలు తప్ప వని హెచ్చరించారు వంటశాలను వంట సా మాగ్రిని పరిశీలించి వంటశాలను వంటశాల సామాగ్రినిపరిశుభ్రంగాఉంచుకోవాలని అవసరమైన వస్తువులను ఎప్పటికప్పుడుతెచ్చుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు

## మణికొండ మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలి సీతారాం దూళిపాల




రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ మండిపడ్డారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని మణికొండ మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు ను కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం సిడిఎంఎ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాల మాట్లాడుతూ.. స్థానికంగా ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని రహదారులు మరమ్మత్తులు లేక రోజుల గడిచిపోయాయని అన్నారు. దీంతోపాటు తాగునీటి సమస్య తీవ్రమైందని, మురుగునీరు రోడ్లపై అడ్డగోలుగా పారుతుందన్నారు. దీంతో ప్రజలు అవస్థలకు గురవుతున్నట్లు వివరించారు. దీంతోపాటు పుప్పాలగూడ గ్రామ పరిధిలోని అంబేద్కర్ భవనం నిర్మించడానికి రూ.49 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. అయితే ఆ నిధులు ఎటు పోయాయో ఎవరికీ స్పష్టత లేదని అన్నారు. ఇదంతా అధికారుల నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని స్థానికంగా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించేలా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జనవరి -31(అక్షరం న్యూస్ )
హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో గుండె నొప్పితో చికిత్స పొందుతున్న ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు చెవుల మల్లేశం ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య పరమర్శించారు. త్వరగా కోలుకోవాలని. ఆకాంక్షించారు

## 6న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /జనవరి 31 / అక్షరం న్యూస్ :
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఈ నెల ఆరవ తేదీన చేపట్టబోయే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను ప్రత్యేకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్రన్ ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని నూతన కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్థానికంగా అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఏర్పాట్లను చూసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాల కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం సైతం సహకరిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ గౌడ్, సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలో రాణిస్తున్న గొంగిడి త్రిషకు అభినందనలు

**తెలియజేసిన ఎల్. హెచ్. పి. ఎస్. ఖమ్మం జిల్లా అధ్యక్షులు. ధర్మసోత్. దశరథ్.నాయక్.**



ప్రపంచ రికార్డు నమోదు చేసిన యువ కెరటం. త్రిష . త్రిష ప్రపంచం గర్వించే స్థాయికి ఎదగాలని అన్నారు.తల్లాడ మండలం రంగం బంజర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూత్రిష అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలానికి చెందిన గొంగోడి త్రిష క్రికెట్ అంతర్జాతీయ స్థాయిలో రాణించడం చాలా సంతోషకరమని. లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్.దశరథ్ నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్ 90 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు. ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కాకుండా భారతదేశాన్ని కూడా గర్వ కారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ లోను. 53. బంతులుగాను. 13 ఫోర్లు. నాలుగు. సిక్స్ లు. 110 పరుగులు. చేసి నాటౌట్ గా రాణించడం మరియు అటు బౌలింగ్ లోను మూడు వికెట్లు తీసుకోవడం ఆల్ రౌండర్ ప్రతిభ కనబడుతుందని కొనియాడారు ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళ క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా త్రిష లాగానే మన తెలంగాణ రాష్ట్రం నుంచి అనేకమంది మహిళలు స్ఫూర్తిగా తీసుకొని అంతర్జాతీయ క్రీడల్లోనూ రాణించాలని మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని దశరథ్ నాయక్ అన్నారు. త్రిష కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు....


## రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వద్దిరాజు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ/31 (అక్షరంన్యూస్)
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి తదితరులు పార్లమెంటులో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఉభయ సభల సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగం ముగిసిన తర్వాత ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.

## మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు విజయలక్ష్మి దంపతులకు సన్మానం..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 31 (అక్షరంన్యూస్)
వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి ముగిసిన సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మున్సిపల్ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాదులో తెలంగాణ భవన్ నందు తొలి మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు విజయలక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు.

## సన్న బియ్యాన్ని పరీశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి వైరా/31 (అక్షరంన్యూస్)
ఖమ్మం జిల్లా వైరా లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.. గోడౌన్ లో ఉన్న నిల్వలను వారు పరిశీలించారు..కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనుంది..గిడ్డంగుల సంస్థ గోడౌన్ లో మిల్లర్లు అప్పగిస్తున్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు..ఈ బియ్యాన్ని రాయల నాగేశ్వరరావు పరిశీలించారు..

# చిత్రోదయం

## సుష్మాస్వరాజ్ కూతురిని కలిసిన తండేల్ టీం



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్. చందూమొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు



అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీ ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. తాజాగా బన్నీవాసు అండ్ తండేల్ టీం దివంగత మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కూతురు బన్సూరి స్వరాజ్‌ను కలిసింది. ఇంతకీ వీరంతా ఎందుకు కలిశారో తెలుసా..? 2017-2018 కాలంలో పాకిస్థానీ జైళ్లలో చిక్కుకుపోయిన మత్స్యకారులను వెనక్కి తీసుకురావడంలో మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ కీలక పాత్ర పోషించారని తెలిసిందే. సుష్మా స్వరాజ్ చిరస్మరణీయ సేవలను గుర్తు చేసుకుంటూ తండేల్ టైటిల్ కార్డ్స్‌లో ఆమె పేరును షేర్ చేసేందుకు అనుమతిచ్చిన బన్సూరి స్వరాజ్‌కు ధన్యవాదాలు తెలియజేసింది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ప్రియాంక చోప్రాకు టాప్ రెమ్యునరేషన్



బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లాంగ్ గ్యాప్ తర్వాత ఈ భామ ఆర్‌ఆర్‌ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29తో ఇండియన్ సిల్వర్ స్క్రీన్‌పైకి గ్రాండ్ రీఎంట్రీకి రెడీ అయిందని తెలిసిందే. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ చిత్రీకరణ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇదిప్రియాంకా చోప్రా తెలుగులో ఫుల్ లెంగ్త్ రోల్‌లో నటిస్తోన్న తొలి సినిమా అని తెలిసిందే. ఈ సినిమాకు తీసుకుంటున్న రెమ్యునరేషన్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తాజా కథనాల ప్రకారం జక్కన్న ప్రాజెక్ట్ కోసం ప్రియాంకా చోప్రా ఏకంగా రూ.30 కోట్లు తీసుకుంటుందట. ఇదే నిజమైతే రీఎంట్రీ తర్వాత ప్రియాంకా చోప్రా తీసుకుంటున్న భారీ మొత్తం అవుతుందంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రియాంకా చోప్రా ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. రాంచరణ్ నటించిన తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.

## స్టైలిష్‌తో అదరగొడుతున్న ఆ హీరో భార్య




పై ఫొటోలో అల్ట్రా స్టైలిష్ లుక్‌లో మెరిసిపోతున్నదెవరో గుర్తు పట్టారా? ఆమె ఓ టాలీవుడ్ హీరో సతీమణి. పెళ్లికి ముందు పలు సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. సహాయక నటిగానూ మెరిసింది. అయితే పెళ్లి తర్వాత కుటుంబానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చింది. సినిమాలకు క్రమంగా దూరమైపోయింది. అయితే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్ లో ఉంటోంది. ఎప్పటికప్పుడు తన లేటెస్ట్ గ్లామర్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోస్, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలా తాజాగా ఆమె షేర్ చేసిన కొన్ని ఫొటోలు తెగ వైరలవుతున్నాయి. ఇందులో ఆమె అల్ట్రా స్టైలిష్ లుక్ లో కనిపించింది. అది కూడా రాత్రి పూట రోడ్డు మీద పోజులిచ్చింది. వీటిని చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు షాక్ అవుతున్నారు. హీరో సతీమణి ఇంత స్టైలిష్ లుక్‌లోకి మారిపోయిందేంటి? అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ అందాల తార ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు వరుణ్ సందేశ్ సతీమణి వితికా షేరు. వితిక 11 సంవత్సరాల వయస్సులో బాలనటిగా తన నటన జీవితాన్ని ప్రారంభించింది. 2008లో అంతు ఇంతు ప్రీతి బంతు (తెలుగులో ఆడవారి మాటలకు అర్థాలే వేరులేలో కలర్స్ స్వాతి పాత్ర) కన్నడచిత్రంతో సినీరంగ ప్రవేశంచేసింది.ఆ తరువాత కన్నడలోనే 2009లో ఉల్లాస ఉత్సాహ సినిమాలో నటించింది. 2009లో ప్రేమించు రోజుల్లో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైంది. ఆ తర్వాత సందడి, ఝుమ్మంది నాదం, భీమిలి కబడ్డీ జట్టు, ప్రేమ ఇష్క్ కాదల్, పడ్డానండి ప్రేమలో మరి, మహాబలిపురం సినిమాల్లో హీరోయిన్ గా, సహాయక నటిగా అలరించింది.



## ప్రముఖ నిర్మాత మృతి

ప్రముఖ నిర్మాత మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆ నిర్మాత ఎవరంటే.. అల్లరి నరేష్‌తో 'మడత కాజా', 'సంఘర్షణ' వంటి చిత్రాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్ (54) శుక్రవారం ఉదయం మృతిచెందారు. సినిమాలపై ఇష్టంతో ఓ వైపు కన్‌స్ట్రక్షన్ రంగంలో బిజీగా ఉంటూనే మరోవైపు సినిమాలను నిర్మించిన నిర్మాత వేదరాజు టింబర్. త్వరలో మరో చిత్ర నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్న సమయంలోనే ఆయన అకాల మరణం ఇండస్ట్రీని విషాదంలోకి నెట్టివేసింది. గత కొంతకాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఎఐజి హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్న వేదరాజు.. త్వరలోనే కోలుకుని క్షేమంగా తిరిగి వస్తారని ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు భావిస్తున్న తరుణంలో.. సడెన్‌గా ఇలా జరగటం వారందరిలో విషాదాన్ని నింపింది. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. అంత్య క్రియలు శుక్రవారమే జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నిర్మాత వేదరాజు టింబర్ మృతికి టాలీవుడ్ ఇండస్ట్రీ నివాళులు అర్పిస్తూ.. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నారు.



## భారీ అంచనాలను పెంచుతున్న వీడి-12

లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత ఫ్యామిలీ స్టార్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడు విజయ్ దేవరకొండ. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. ఇక ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలన్న కసితో ఉన్న విజయ్ దేవరకొండ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి వీడీ12. జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిర్మాత సూర్య దేవర నాగవంశీ అదిరిపోయే అప్‌డేట్ అందించాడు. మీ అందరి నిందల తర్వాత నేను గౌతమ్‌ను చాలా హింస పెట్టాక.. ఫైనల్‌గా టైటిల్‌ను లాక్ చేశాం. వీడీ 12 టైటిల్ త్వరలోనే వెల్లడిస్తామని నాగవంశీ ట్వీట్ చేశాడు. ఈ నేపథ్యంలో ఇంతకీ ఆ టైటిల్ ఏమై ఉంటుందా అని తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. ఈ సినిమాను మే 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారని వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీ టీజర్‌ను ఫిబ్రవరి 7న విడుదల చేయనున్నట్టు సమాచారం. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ తొలిసారి ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడు. విజయ్ దేవరకొండ ఇందులో పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో కనిపించనున్నాడని సమాచారం.



## కలెక్టర్ కాబోయి యాక్టర్ అయింది



డాక్టర్ కాబోయి..యాక్టర్ అయ్యాను అనే సామేత చాలాకాలం నుంచి మనం వింటూనే ఉన్నాం. కానీ ఓ హీరోయిన్ కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా మారింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు.. రాశి ఖన్నా.అవును ఇది నిజం. రాశి ఖన్నా కలెక్టర్ కాబోయి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ వివరాల్లోకి వెళ్తే...రాశి ఖన్నా 1990 నవంబరు 30న న్యూఢిల్లీలో జన్మించారు. రాశి ఖన్నా మొదటి నుంచి కూడా బ్రిలియంట్ స్టూడెంట్.స్కూల్లో , కాలేజీలో టాపర్. మధ్యతరగతి కుటుంబానికి చెందిన రాశి ఖన్నా,తొలుత ఉద్యోగం చేయలని భావించింది. అందుకే కలెక్టర్ చదవాలని కోరుకుంది. కొంతకాలం ట్రైనింగ్ తీసుకొని పరీక్షలు కూడా రాసింది. కానీ విఫలం అవ్వడంతో ఆ తర్వాత నటనపై ఆసక్తి పెంచుకొని సినీ రంగం వైపు అడుగులు వేసింది.రాశి ఖన్నా తెలుగు, తమిళం , హిందీ సినిమాలలో నటించారు.ఆమె తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. 'ఊహలు గుసగుసలాడే' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైంది. మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. 'జోరు','జిల్','బెంగాల్ టైగర్', 'శివం', 'సుప్రీం', 'హైపర్', 'జై లవ కుశ', , 'టచ్ చేసి చూడు', 'తొలిప్రేమ', 'శ్రీనివాస కళ్యాణం' తదితర సినిమాల్లో నటించారు.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికినీ, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకపోయింది.రాశి ఖన్నా ప్రస్తుతం హిందీలో వెబ్ సిరీస్‌తో పాటు యోధ సినిమాలో యాక్ట్ చేస్తోంది. తెలుగులో పద్ధతి కనిపించే రాశి ఖన్నా..బాలీవుడ్‌లో మాత్రం హాట్‌గా కనిపిస్తోంది. అక్కడి హీరోలతో లిప్‌లాక్‌లు ఇస్తూ రెచ్చిపోతుంది. ఇలా ఐఏఎస్ కావాల్సిన రాశి ఖన్నా హీరోయిన్‌గా మారింది.

